




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 11 సంచిక :129 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ శనివారం 11 జనవరి 2025 వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :129 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA SAT 11 JANUARY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## నేనే క్షమాపణ చెప్పాను..
## మీకు చెప్పడానికి ఏంటి నామోషీ?



- టీటీడీ ఛైర్మన్, సభ్యులు ప్రెస్ మీట్ పెట్టి క్షమాపణ చెప్పాలన్న పవన్
- కొందరు అధికారులు పని చేయడం మానేశారని మండిపాటు
- కూటమి ప్రభుత్వం 15 ఏళ్లకు తక్కువ కాకుండా ఉండాలని ఆకాంక్ష

పెన్ పవర్ డెస్క్: తిరుమల తొక్కిసలాట ఘటనలో ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం ఎంతో బాధించిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈ విషాద ఘటనపై టీటీడీ ఛైర్మన్, సభ్యులు ప్రెస్ మీట్ పెట్టి క్షమాపణ చెప్పాలని సూచించారు. తానే క్షమాపణ చెప్పినప్పుడు... మీకు చెప్పడానికి నామోషీ ఏమిటని ప్రశ్నించారు. తాను మాత్రమే దోషిగా నిలబడాలా? అని ప్రశ్నించారు. వీఐపీ ట్రీట్మెంట్ తగ్గించాలని... కామన్ మేన్ ట్రీట్మెంట్ పెంచాలని చెప్పారు.

వివరాలు 2లో..



# రూ. 4 లక్షల కోట్ల పెట్టుబడులకు
# సంతకాలు చేశాం

- రాష్ట్ర పునర్నిర్మాణాన్ని ప్రారంభించామన్న చంద్రబాబు
- నిర్మాణ రంగం వేగంగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నానని వ్యాఖ్య
- రూ. 4 లక్షల కోట్ల పెట్టుబడులకు సంతకాలు చేశామన్న సీఎం



పెన్ పవర్ డెస్క్:కొత్త ఏడాదిలో రాష్ట్రంలో నిర్మాణ రంగం వేగంగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నానని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్మాణ రంగం అధ్వానంగా మారిందని అన్నారు. తమను నమ్మిన ప్రజలు 93 శాతం స్ట్రైక్ రేట్ తో విజయాన్ని అందించారని... కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్ర పునర్నిర్మాణాన్ని ప్రారంభించామని చెప్పారు. గుంటూరులోని చేబ్రోలు హనుమయ్య మైదానంలో నిర్వహిస్తున్న నరెడ్కో ప్రాపర్టీ షోను చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ విశాఖకు వచ్చి రూ. 2 లక్షల కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారని చంద్రబాబు తెలిపారు. నిర్మాణ రంగంపై 34 లక్షల మంది ఆధారపడి ఉన్నారని చెప్పారు. ఉచిత ఇసుక విధానాన్ని తీసుకొచ్చి నిర్మాణ రంగానికి ఊతమిచ్చామని అన్నారు. భూ సమస్యలకు సంబంధించి గతంలో ఎన్నడూ చూడని విధంగా దరఖాస్తులు వస్తున్నాయని ముఖ్యమంత్రి చెప్పారు.

వివరాలు 2లో..

## రోజా కూడా తిరుమల పవిత్రత గురించి మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉంది

- తిరుమల ఘటన నేపథ్యంలో వైసీపీ నేత రోజాపై పంచుమర్తి అనురాధ మండిపాటు
- ఈ ఘటనను అడ్డుపెట్టుకుని రోజా డ్రామాలు ఆడేందుకు పరామర్శ నెపంతో అక్కడికి వెళ్లారని విమర్శ
- టీటీడీని వైసీపీ నేతలు ఏటీఎం మిషన్‌గా మార్చేశారన్న అనురాధ



పెన్ పవర్ డెస్క్:తిరుమలను ఆదాయ వనరుగా మార్చుకుని, కలి యుగ దైవాన్ని కూడా దోచేసిన వైసీపీ నేత, అవినీ తి అనకొండ రోజా రెడ్డి

వివరాలు 2లో..

## ఢిల్లీలో పాతికేళ్లుగా బీజేపీకి అధికారం దక్కలేదు... అందుకే ద్వేషం పెంచుకుంది



- ఢిల్లీని బీజేపీ నేర రాజధానిగా మారుస్తోందని ఆగ్రహం
- దొంగతనాలు, చైన్ స్నాచింగ్, గ్యాంగ్ వార్‌లు నిత్యకృత్యమయ్యాయని ఆగ్రహం
- మహిళలు బయటకు రావాలంటే భయపడుతున్నారన్న కేజ్రీవాల్

పెన్ పవర్ డెస్క్:పాతికేళ్లుగా బీజేపీకి ఢిల్లీలో అధికారం దక్కలేదని, దీంతో ఇక్కడి ప్రజలపై ఆ పార్టీ ద్వేషం పెంచు కుందని ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్

వివరాలు 2లో..

## వైఎస్ అభిషేక్ రెడ్డి కన్నుమూత



- అనారోగ్యంతో మృతి చెందిన అభిషేక్ రెడ్డి
- భౌతికకాయాన్ని పులివెందులకు తరలిస్తున్న కుటుంబ సభ్యులు
- ఉదయం పులివెందులలో అంత్యక్రియలు

వివరాలు 2లో..

## ప్రాణాలు తీసిన వారిని ఎందుకు కాపాడుతున్నారు?




- తిరుపతి తొక్కిసలాటకు టీటీడీ ఛైర్మన్, ఈవో, అదనపు ఈవో, ఎస్పీ కారణమన్న రోజా
- సమాజ మెప్పు కోసం ఈ విషయాన్ని పవన్ అంగీకరించారని వ్యాఖ్య
- బాధ్యులపై చర్యలను ఎందుకు కోరడం లేదని ప్రశ్న

వివరాలు 2లో..

## చెవిరెడ్డికి హైకోర్టులో షాక్..
## క్వాష్ పిటిషన్ కొట్టివేత

- చెవిరెడ్డి పిటిషన్ ను తోసిపుచ్చిన ఏపీ హైకోర్టు
- బాలికపై అత్యాచారం జరిగిందంటూ చెవిరెడ్డి వ్యాఖ్యలు
- చెవిరెడ్డిపై పోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు

పెన్ పవర్ డెస్క్: వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు షాకిచ్చిం ది. ఆయనపై నమోదైన పోక్సో కేసును కొట్టివేసేందుకు నిరాకరిస్తూ శుక్రవారం తీర్పు చెప్పింది. చెవిరెడ్డి దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ ను తోసిపుచ్చింది. గతంలో పద్నాలుగేళ్ల బాలికపై



వివరాలు 2లో..

## క్షమాపణలు చెప్పడంలో తప్పులేదు!

### తొక్కిసలాట ఘటనపై టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు

- క్షమాపణలు చెప్పినంత మాత్రాన చనిపోయిన వారు తిరిగి రారని వ్యాఖ్య
- ఎవరో ఏదో మాట్లాడారని స్పందించాల్సిన అవసరం లేదన్న బీఆర్ నాయుడు
- విచారణను త్వరగా పూర్తి చేయాలని సీఎంను కోరుతామన్న టీటీడీ ఛైర్మన్

పెన్ పవర్ డెస్క్: వైకుంఠ ఏకాదశి ద్వార దర్శనం టోకెన్ల జారీ వేళ జరిగిన తొక్కిసలాట ఘటనపై టీటీడీ ఛైర్మ న్ బీఆర్ నాయుడు మరోసారి స్పందించా రు. తొక్కిసలాట ఘటనకు బాధ్యులైన వారిని ఉపేక్షించేది లేదన్నారు. ఈ ప్రమాదంపై క్షమాపణలు



వివరాలు 2లో..

## ఏపీ ప్రజలకు ప్రధాని మోదీ వెన్నుపోటు



- రాష్ట్ర ప్రజలను మోదీ దారుణంగా మోసం చేశారన్న షర్మిల
- విశాఖ పర్యటనలో విభజన హామీలపై ప్రధాని ఒక్క మాట కూడా మాట్లాడలేదని విమర్శ
- మోదీతో సీఎం చంద్రబాబుది సక్రమ సంబంధమైతే జగన్‌ది అక్రమ సంబంధమని వ్యాఖ్య
- మన దేశాన్ని రక్షించుకోవాలి అంటే కాంగ్రెస్ పార్టీ అవసరమన్న షర్మిల

పెన్ పవర్ డెస్క్:ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు పొడిచారని అన్నారు. హోదా ఇస్తామని మో సం చేశారని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలను దారుణంగా మోసం చేసిన మోదీతో సీఎం చంద్రబాబుది సక్రమ సంబంధమైతే జగన్‌ది అక్రమ సంబంధమని షర్మిల విమర్శించారు. ఈ మేరకు ఏపీసీసీ చీఫ్ ట్వీట్ చేశారు. "ఏపీ ప్రజలను ప్రధాని మోదీ దారుణంగా వెన్నుపోటు పొడిచారు.

వివరాలు 2లో..

## హరీశ్ రావును 28వ తేదీ వరకు అరెస్ట్ చేయవద్దు
### పోలీసులకు హైకోర్టు ఆదేశాలు

- హరీశ్ రావుపై పంజాగుట్ట పీఎస్‌లో చక్రధర్ గౌడ్ ఫిర్యాదు
- కేసు నమోదు కావడంతో హైకోర్టులో హరీశ్ రావు క్వాష్ పిటిషన్
- హరీశ్ రావును 28వ తేదీ వరకు అరెస్ట్ చేయవద్దని మధ్యంతర ఆదేశాలు

పెన్ పవర్ డెస్క్:తెలంగాణ హైకోర్టులో బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావుకు తాత్కాలిక ఊరట లభించింది. పంజాగుట్ట పోలీసులు తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని, అరెస్ట్ చేయకుండా ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టులో హరీశ్ రావు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను గతంలో విచారించిన న్యాయస్థానం... హరీశ్ రావును అరెస్ట్ చేయవద్దని ఆదేశించింది. ఈరోజు నేడు మరోసారి ఈ పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది.కౌంటర్ దాఖలు చేయాలని ఫిర్యాదుదారు చక్రధర్ గౌడ్‌కు ఆదేశాలు జారీ చేసింది.

వివరాలు 2లో..




## మిల్క్ షేక్ తయారుచేసిన రాహుల్ గాంధీ..



పెన్ పవర్ డెస్క్:లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఓ రెస్టారెంట్ లో స్వయంగా మిల్క్ షేక్ తయారుచేసి కస్టమర్ కు అందించారు.

వివరాలు 2లో..

## ఎమ్మెల్యే చేతుల మీదుగా పెన్ పవర్ క్యాలండర్ ఆవిష్కరణ



**రాజవొమ్మంగి పెన్ పవర్ జనవరి 10:** రాజవొమ్మంగి మండలంలోని శుక్రవారం నాడు జడ్డంగి గ్రామంలో వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ముక్కోటి ఏకాదశి సందర్భంగా వెంకటేశ్వర స్వామి ఆలయంలో రంప ఎమ్మెల్యే శిరీష దేవి భర్త విజయభాస్కర్ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం పెన్ పవర్ క్యాలెండర్ ఆవిష్కరణ రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష దేవి భర్త విజయభాస్కర్ చేశారు ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


# పెన్ పవర్

## ఉభయ గోదావరి

కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు


## మినీ గోకులం షెడ్లు ప్రారంభించిన మంత్రి సుభాష్.





**కె గంగవరం పెన్ పవర్ జనవరి:** పశుపోషకులకు చేయూతనిచ్చే పాడి పరిశ్రమను ప్రోత్సహించేందుకు రాష్ట్రవ్యాప్తంగా రైతులకు రాయితీపై మినీ గోకులాలను (పశువుల షెడ్లను) నిర్మించడం జరుగుతోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు.శుక్రవారం కే గంగవరం మండలం శివల గ్రామంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా నిర్మించిన మినీ గోకులాలను మంత్రి సుభాష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో వ్యవసాయానికి అనుబంధంగా రైతులు పశుపోషణ పై ఆధారపడి జీవిస్తునారు.అటువంటి వారికి అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా 90% రాయితీ పై మినీ గోకులాలను నిర్మించడం జరుగుతోందన్నారు.ఈ పథకంలో భాగంగా 2,4,6 పశువులు కలిగిన రైతులకు పశువుల షెడ్లు నిర్మించడం జరుగుతుందన్నారు.2 పశువులకు 1,15,000రూపాయలు,4 పశువులకు1,85,000రూపాయలు,6 పశువులకు2,30,000 రూపాయల అంచనా తో 90 రాయితీ ప్రభుత్వమే అందిస్తూ కేవలం 10 శాతం మాత్రమే రైతులు భరించేలా పశువుల షెడ్లు నిర్మించడం జరుగుతుందన్నారు. రామచంద్రపురం నియోజకవర్గంలో 3,63,49,798 రూపాయల ఉపాధి హామీ నిధులతో 182 పశువుల షెడ్లు మంజూరయ్యాయని వీటిలో ఇప్పటికే 44 పశువుల షెడ్ల నిర్మాణం పూర్తి చేయడం జరిగిందన్నారు.కే గంగవరం మండలం శివల గ్రామంలో దువ్వూరి రామకృష్ణుడు, వాసంశెట్టి మంగ, చీకట్ల ఉమామహేశ్వరరావు అనే లబ్ధిదారులకు చెందిన మూడు పశువుల షెడ్లను మంత్రి ప్రారంభించారు.రాయితీపై గోకులాలను నిర్మించడం పట్ల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డ్వామా పీడి మధుసూదన్,ఎంపీపీ పంపన నాగమణి,వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ జి సురేష్ బాబు,డాక్టర్ సంయుక్త,శివలా గ్రామ సర్పంచ్ సాయి, ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి సాంప్రదాయాల కలయికే సంక్రాంతి పండుగ





- కలెక్టర్ మహేష్ కుమార్
- కలక్టరేట్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**అమలాపురం రూరల్, పెన్ పవర్, జనవరి,10:**సంస్కృతి సాంప్రదాయాల కలయికే తెలుగు వారి పెద్ద పండుగ సంక్రాంతి అని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పేర్కొన్నారు శుక్రవారం స్థానిక కలెక్టరేట్ ప్రాంగణం నందు సంక్రాంతి పండుగను పురస్కరిం చుకుని ముందస్తుగా సంక్రాంతి సంబరాలను ఉద్యోగులతో అంగరంగ వైభవంగా భోగి మంటలు రంగవల్లులు ముగ్గులు వేసి టగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కోనసీమ జిల్లా ప్రజానీకానికి జిల్లా కలెక్టర్ ముందస్తుగా సం క్రాంతి పండుగ శుభాకాం క్షలు తెలిపారు. కలెక్టరేట్ ప్రాంగణాన్ని తెలుగుదనంతో సంక్రాంతి శోభ ఉట్టిపడేలా తీర్చిదిద్దారు ఈ సంక్రాంతి ప్రజలందరి జీవితాల్లో వెలుగు నింపా లని, ఎల్లప్పుడూ సుఖ, సంతోషాలతో జీవించాల ని, ప్రజానీకం అందరూ సుభిక్షంగా, ఆయురా రోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రజానీకానికి మరొక మారు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంక్రాంతి సంబరాల కార్యక్రమానికి మంచి ఆదరణ లభించిందన్నా రు. జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషా%శీ%తి ప్రసంగిస్తూ తెలుగువారు జరుపుకునే ప్రతి పండుగకు ఒక విశి ష్టమైన చరిత్ర ఉందన్నారు. మన సాంస్కృతీ సంప్ర దాయాలను, ప్రతి ఒక్కరు పాటిస్తూ గౌరవించాలన్నారు హిందువులు జరుపుకునే సాంప్రదాయ పండుగ సంక్రాంతి పండుగకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు అన్ని పండుగలు తిధి ఆధారంగా జరుపుకుంటే సంక్రాంతి మాత్రం సూర్య గమనం ఆధారంగా జరు పుకునే పండుగని ఆమె తెలిపారు. తెలుగువారి అత్యంత ప్రాముఖ్యమైన పండుగగా సంక్రాంతి పండుగ ప్రాచుర్యం పొందిందన్నారు. పంటల సమృద్ధిగా పండి ఉత్పత్తులు చేతికి అందిన సందర్భంగా ఎంతో ఆనందో త్సవాలతో ఈ పండుగను బంధుమిత్రులతో సాంస్కృతి సాంప్రదాయాలకు అద్దంపట్టే రీతిలో అత్యంత వైభవపే తంగా నిర్వహించుకోవా లన్నారు. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే కాలమే మకర సంక్రమణమన్నారు. మకర సంక్రమణ%శీ% నుండి ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభమవుతుందన్నారు. సంక్రాంతి పండుగ మన కలెక్టరేట్లో చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు ఈ జిల్లాలో సంక్రాంతి పండుగ యొక్క ప్రాధాన్యతను కలెక్ట రేట్ పరిపాలన అధికారి కే కాశీ విశ్వేశ్వరరావు జిల్లా కలెక్టర్ వారికి వివరిస్తూ కోనసీమ ప్రాంతంలో కొత్తపేట హైస్కూల్ గ్రౌండ్లో నిర్వహించే సంక్రాంతి పండుగ మహోత్సవం ప్రభల ఊరేగింపు బాణ సంచా కార్యక్రమం అత్యంత వైభవపేతంగా జరుగు తుందని,ఈ పం డుగకు కోనసీమ వాసులు అత్యంత ప్రాధాన్యత ఇస్తారని తెలిపారు స్థానిక కలెక్టరేట్లో ప్రాంగణంలో సంక్రాంతి శోభ పండుగ ఏర్పాట్లు బాగు న్నాయని కలెక్టరేట్ పరిపాలన అధికారి కాశీ విశ్వేశ్వర రావు ను జిల్లా జాయింట్ కలెక్టర్ అభినం దించారు. జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ అధికారులకు ఇబ్బందికి టగ్ ఆఫ్ వార్ పోటీని వారు ప్రారంభించారు.టగ్ ఆఫ్ వార్ పోటీలో గెలిచిన వారికి మెమోంటో అందజేశారు. జిల్లా అధికారులకు కలెక్టరేట్ సిబ్బందికి జాయింట్ కలెక్టర్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా సంక్రాంతి పండుగను కుటుం బ సమేతంగా జరుపుకోవా లని కోరుతూ అధికారులకు సిబ్బందికి జిల్లా కలెక్టర్ మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో, సివిల్ సప్లై డిఎం బాల సరస్వతి, జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారి డిపిసి మెంబర్ శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ కిషోర్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.

# ఐదు మండలాలలో 60 గ్రామాలకు నిలిచిపోయిన తాగునీరు...



### మరమ్మత్తులు చేయిస్తామని చెప్పిన ఇరిగేషన్ ఈఈ..



**దేవీపట్నం,పెన్ పవర్,జనవరి10:** ఐదు మండలాలలో ప్రజలకు నిత్యం తాగునీటిని సరఫరా చేసే ప్రాజెక్ట్... 60 గ్రామాలలో ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించే తాగునీటి ప్రాజెక్ట్... సుమారు రెండు లక్షల మంది జనాలకు తాగునీటి సమస్య లేకుండా చూసే సత్యసాయి మంచినీటి పథకం మరమ్మత్తులు పాలయ్యింది.. ఐదు మండలాలలో తాగునీటి సమస్య నెలకొంది.. అధికారులు త్వరగా చర్యలు చేపట్టకపోతే పండగ రోజుల్లో మంచినీరు దొరక్క ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడుతుంది.. సీతానగరం మండలం పురుషోత్తపట్నం గ్రామ సమీపంలో సత్యసాయి మంచినీటి పథకం ద్వారా కొన్ని సంవత్సరాలుగా తాగునీటి సరఫరా జరుగుతుంది. సీతానగరం, దేవీపట్నం, కోరుకొండ, గోకవరం, రంపచోడవరం మండలాలలో ప్రజలకు ఈ ప్రాజెక్టు ద్వారానే తాగునీటి సరఫరా జరుగుతుంది. సుమారు 60 గ్రామాలలో ప్రజలు ఈ మంచినీటిని వాడుతున్నారు. గోదావరి నదిలో నీటిని ఫిల్టర్ చేసి స్వచ్ఛమైన నీటిని ప్రజలకు అందిస్తున్నారు. లక్షలాది ప్రజలకు తాగునీటిని అందించే సత్యసాయి ప్రాజెక్టు సమస్యలతో నిండిపోయి ఉంది. ఇందులో పనిచేసే కార్మికులకు గత సంవత్సర కాలంగా జీతాలు లేవు. జీతాలు సక్రమంగా రాకపోయినా విధులు నిర్వహిస్తూనే ఉన్నారు. ఎక్కడ పైపులైన్లు డ్యామేజ్ జరిగిన ప్రజలకు నీటి సమస్య రాకుండా కార్మికులు చూసుకుంటున్నారు. ఇప్పుడు సత్యసాయి ప్రాజెక్టుకు సంబంధించి నీటిని ఫిల్టర్ చేసే ప్రాంతంలో విద్యుత్ మోటార్లు కాలిపోయాయని సిబ్బంది తెలిపారు. ఇక్కడ మూడు మోటార్లు ఉండాల్సి ఉండగా, మూడు పాడైనట్లు చెప్పారు. ఈ కారణంగా అన్ని ప్రాంతాలకు నీటి సరఫరా నిలిచిపోయిందని, కొత్త మోటార్లు ఏర్పాటు చేస్తే ఎటువంటి సమస్య ఉండదని చెబుతున్నారు. ప్రస్తుతం ఈ మోటార్లు రిపేరు చెయ్యకపోతే ప్రజలకు తీవ్ర తాగునీటి సమస్య ఏర్పడుతుంది. పండగ రోజుల్లో ప్రజలకు తాగునీరు అందక ఇబ్బందులు పడే పరిస్థితి ఉంది. అధికారులు ఈ సమస్యపై దృష్టి సారించి తక్షణం పరిష్కరించాల్సి ఉంది. సత్యసాయి తాగునీటి పథకం పై ఐదు మండలాల ప్రజలు ఆధారపడి ఉన్నారు. ఇప్పటికే చాలా గ్రామాలకు తాగునీరు నిలిచిపోయింది.

**సమస్యను పరిష్కరిస్తాం..**

ఈ విషయాన్ని సత్యసాయి ఇరిగేషన్ ఈఈ దృష్టికి తీసుకెళ్లగా, నీటిని సరఫరా చేసే చోట మోటార్లు దెబ్బతిన్నాయని, వాటిని వెంటనే మరమ్మతులు చేయిస్తామని చెప్పారు. ప్రజలకు తాగునీటికి ఇబ్బందులు లేకుండా వెంటనే చర్యలు చేపడుతున్నామని అన్నారు.

## మెట్టలో కాలు దువ్వేనా...?



**కోడి పందేలకు బరులు సిద్ధం..**

**ఇప్పటికే పందేలకు వేలం పాటలు నిర్వహించిన నిర్వాహకులు**

**పోలీసుల బైండోవర్ కేసులు పెడచెవిన పెట్టిన వైనం**

**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 10:** జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి మండలాల్లో కోడి పందేలకు బరులు సిద్ధమవుతున్నట్లు స్థానికుల సమాచారం. గతంలో నిర్వహించిన ప్రాంతాల్లోనే కోడి పందేలు నిర్వహించేందుకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. అయితే ఇప్పటికే ఆయా ప్రాంతాను శుభ్రం చేయించారు. పండుగ ముందు రోజు ఫ్లడ్ లైట్లు, బరులు చుట్టూ మ్యాట్లు కట్టనున్నారు. దీనిపై పందేలు జరిగే గ్రామాల్లో నిర్వాహకులు వేలంపాటలు నిర్వహించారు. కోడిపందేలు మాటున గుండాట ఆడ్డానికి వేలం పాటలు జరిగాయి. పోలీసులు ఎన్ని ఆంక్షలు విధించిన, ఎంత అవగాహన కల్పించిన బైండోవర్ కేసులు పెట్టినా వాటిని నిర్వాహకులు పెడచెవిన పెట్టి పందేల నిర్వాహణకు తమ పనుల్లో బిజీబిజీగా ఉన్నారు. ఎవరికి ఎంతెంత కమిషన్లు ముట్టచెప్పాలో, పందేలు ఆగకుండా ఎటువంటి చర్యలు తీసుకోవాలో అందరితో మాట్లాడుకుంటున్నట్లు తెలుస్తుంది. అసలు పందేలు జరుగుతాయా లేదా నిలువరిస్తారో తెలియాలంటే మరొక్క రోజు ఆగాల్సిందే. సోమవారం నుంచే భోగి పండుగ మొదలవడంతో పందెంరాయుళ్లంతా ఎప్పుడెప్పుడు పందేలు నిర్వహిస్తారు, ఏఏ చోట్ల నిర్వహిస్తారో ఇప్పటి నుంచే ఆరా తీస్తున్నారు. అయితే వారిందరికీ కూడా ఇప్పటికే ఏఏ చోట నిర్వహిస్తారో, పెద్ద పందేలు ఎక్కడో ఫోన్ల ద్వారా సమాచారాలు చేరవేసినట్లు తెలుస్తుంది. ఏదేమైనా పండుగ మూడు రోజులు కోడిపందేలు, పేకాట, గుండాట వంటి జూదాలు ఆడి తీరతామంటున్న పందెంరాయుళ్లపై పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచిచూడాల్సిందే.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటనలో జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 10:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ శుక్రవారం పిఠాపురం నియోజకవర్గంలో పర్యటన చేశారు. ఆ పర్యటనలో ఎంపీ ఉదయ శ్రీనివాస్, పిఠాపురం ఇన్చార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ తో కలిసి జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పాల్గొన్నారు. ముందుగా రాజమండ్రి విమానాశ్రయంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు జనసేన ఇన్చార్జి రమేష్ స్వాగతం పలికారు. పవన్ కళ్యాణ్ పర్యటన మొత్తం తుమ్మలపల్లి రమేష్ ఆయన వెంట ఉన్నారు.

# ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ధర్నా




**తాడేపల్లిగూడెం , పెన్ పవర్,జనవరి 10:**ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ శుక్రవారం పెంటపాడు మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ఇళ్ల స్థలాలు కేటాయించాలని నినాదాలు చేశారు.ఈ ధర్నానుద్దేశించి వ్యవసాయకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే.లక్ష్మణరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం అభాగ్యులైన నిరుపేదలను నిర్లక్ష్యం చేసిందని వివరించారు. మండలంలోని పెంటపాడు,ఆకుతీగపాడు, జట్లపాలెం,కస్పా పెంటపాడు, వల్లూరుపల్లి గ్రామాల్లో ఇళ్ల స్థలాలు లేని వారిని గుర్తించారని, కానీ వారికి స్థలాలు కేటాయించ లేదని దుయ్యబట్టారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఇంటి స్థలం ఇస్తామని, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఆర్థిక సహాయం అందజేస్తామని ఇచ్చిన హామీల మేరకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. పట్టాలు మంజూరు చేయాలని, ఐదు లక్షల ఆర్థిక సహాయం అందజేయాలని లక్ష్మణరావు ప్రభుత్వాన్ని కోరారు. వీరంతా అద్దెకు నివసిస్తూ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారేనని, ఏదైనా అనారోగ్యం పాలైతే ఇంటి యజమాని, అద్దెకు ఉన్న వారిని ఇల్లు ఖాళీ చేయించే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అద్దెకు ఉంటున్న వారి కుటుంబంలో ఎవరైనా మరణిస్తే వారిని ఆ ఇంటి నుండి తక్షణమే ఖాళీ చేయిస్తున్నారని, సరైన ఉపాధి లేకపోవడంతో ఇంటి అద్దెలను చెల్లించలేక, పిల్లలను చదివించలేక, వారిని పోషించలేక దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నా రని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం పెంటపాడు మండల తహసీల్దార్ ఏడిద కోట శ్రీనివాస్ కి వినతి పత్రాన్ని అందజేశారు. తహసీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇళ్ల స్థలాల విషయమై ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని, తమకు ఎటువంటి సూచనలు ఇవ్వలేదని చెప్పారు. అధికారికంగా ఇళ్ల స్థలాల విషయమై ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన వెంటనే మండలంలోని అర్హులైన ప్రతి లబ్ధిదారునికి అందించే దిశగా ఇస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు వంకా అప్పారావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి దిద్దే నాగేశ్వరరావు, సిపిఐ నాయకులు కొణతాల నాగరాజు, ఉయ్యూరి సత్యనారాయణ, మోర్ల రాజేష్, దున్న జాన్ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్ శ్రీదేవి కి డాక్టరేట్



**అమలాపురం రూరల్, పెన్ పవర్, జనవరి,10:**అమలాపురం ఎస్కేబీఆర్ కళాశాల ఆర్థిక శాస్త్ర విభాగాధిపతి నల్లా శ్రీదేవి పార్వతికి ఆంధ్ర విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. తూర్పుగోదావరి జిల్లాలో అరటి ఉత్పత్తి మార్కెటింగ్ అనే అంశంపై చేసిన పరిశోధనలకు శ్రీదేవికి డాక్టరేట్ అవార్డు లభించింది. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆర్థిక శాస్త్ర ఆచార్యులు డా.జి.నాగరాజా నేతృత్వంలో పరిశోధనా పత్రాలు సమర్పించారు. ఇదిలా వుండగా శ్రీదేవి స్లేట్ (స్టేట్ లెవెల్ ఎలిజిబులిటీ టెస్ట్)లో కూడా ఉత్తీర్ణత సాధించారు. సామాజిక సేవలో భాగంగా శ్రీదేవి అమలాపురం మునిసిపాలిటీ 26 వ వార్డు కౌన్సిలర్ గా సేవలందించారు. కాగా శ్రీదేవి అమలాపురం మాజీ మున్సిపల్ చైర్మన్, పట్టణ ప్రముఖులు నల్లా విష్ణు మూర్తి కుమార్తె. శ్రీదేవికి డాక్టరేట్ ప్రదానం చేయటం పట్ల ఎస్.కె.బి.ఆర్.కళాశాల పాలక వర్గ అధ్యక్షులు నడింపల్లి సుబ్బరాజు, కార్యదర్శి తాతా అవధాని, సభ్యులు డి.ఎస్.ఎన్. రాజు, ప్రిన్సిపాల్ నూకల శ్రీనివాస్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది హర్షం వ్యక్తం చేసారు.

## పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు ఉంటాయి



**కుక్కునూరు,పెన్ పవర్,జనవరి 10** :సంక్రాంతి పండుగ సందర్భంగా ఎవరైనా చట్టవ్యతిరేకమైన కోడి పందాలు,పేకాట,గుండాట నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కుక్కునూరు తహశీల్దార్ రమేష్ బాబు తెలిపారు. శుక్రవారం కుక్కునూరు కూడలిలో ప్రజలకు అవగాహన చేశారు.సాంప్రదాయంగా రంగవల్లీలు,కబడ్డీ పోటీలు,వాలీబాల్ వంటి ఆటలు ఆడుకోవాలని తెలిపారు.చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, కొంతమంది పై బైండోవర్ కేసులు నమోదు చేశామని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి నరసింహారావు,రెవెన్యూ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మన సాంప్రదాయం... మన సంక్రాంతి...



● జి.బి.ఆర్ లో వైభవంగా సంక్రాంతి సంబరాలు..



**అనపర్తి,పెన్ పవర్,జనవరి 10:** సంస్కృతి సంప్రదాయాల్లో భాగంగా మన సంక్రాంతి.. మన సంప్రదాయం..అనే నినాదంతో సంక్రాంతి వేడుకలు జిబిఆర్ కళాశాల ఆవరణలో యాజమాన్యం అంగరంగ వైభవంగా శుక్రవారం నిర్వహించారు. మన సంస్కృతి సాంప్రదాయాల పట్ల విద్యార్థులలో అవగాహన పెంచడానికి అనేక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు పతంగుల పోటీలు, వివిధ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. విద్యార్థులతో పాటు వారి తల్లులకు కూడా ప్రాధాన్యతనిచ్చేలా వారికి రంగవల్లుల పోటీలు, ఫుట్ ఫెస్ట్ పోటీలు నిర్వహించి బయటి న్యాయనిర్ణేతలచే జడ్జిమెంట్ చేయించి విజేతలకు బహుమతి ప్రధానం చేయడం జరిగినది. నర్సరీ ఎల్.కే.జీ యూ.కే.జీ విద్యార్థులకు భోగిపం డ్లను పోయడం జరిగినది. గంగిరెద్దుల ఆటలు, పులివేషాలు, కోడిపందాలు, గొబ్బిళ్ళు, భోగిమంటలు, హరిదాసులు, పూర్వకాలం నాటి గ్రామీణ వాతావరణాన్ని తలపింపజేసేలా గుడిసెలు, నృత్యకార్యక్రమాలు, వివిధ రకాల ఆటలు, విద్యార్థుల రకరకాల వేషధారణలు, కోలాటాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం జి.బి.ఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డీన్ హరిప్రసాద్, హై స్కూల్ హెచ్ఎం రామారావు, ప్రైమరీ హెచ్ఎం భువనేశ్వరి, ప్రీ ప్రైమరీ హెచ్ఎం కామాక్షి, ఏసీ క్యాంపస్ హెచ్ఎం వరలక్ష్మి, ఇంఛార్జులు శ్రీ వెంకట రెడ్డి, వెంకట రెడ్డి ఏవో ఆచారి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ పెద్దలు నల్లమిల్లి వెంకట రెడ్డి (నేషనల్), మారెళ్ల పురుషోత్తమ శర్మ, జి.బి.ఆర్ మేనేజ్మెంట్ సభ్యులు, గవర్నింగ్ బాడీ మెంబర్ గొలుగూరి రామారెడ్డి (రాము), పీజీ కోర్సుల డైరెక్టర్ బి. రత్నారెడ్డి, డిగ్రీ కాలేజ్ డైరెక్టర్స్ హరినాథ రెడ్డి, శ్రీ పాపిరెడ్డి, స్పోర్ట్స్ ఇంఛార్జ్ మహేంద్ర రెడ్డి, జూనియర్ కాలేజ్ డైరెక్టర్ ఎం. ఉమా వెంకట రెడ్డి, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ నల్లమిల్లి పెద్దబ్బాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మండలంలోని శంకుస్థాపన కార్యక్రమం చేపట్టిన- రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష దేవి





**రాజవొమ్మంగి పెన్ పవర్ జనవరి 10:** రాజవొమ్మంగి మండలం లోని శుక్రవారం నాడు జడ్డంగి వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద రంప ఎమ్మెల్యే శిరీష దేవి భర్త విజయభాస్కర్ ఆలయంలో పూజలో పాల్గొన్నారు అనంతరం ఒట్టిగడ్డ గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన గోసాలను కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు ఎమ్మెల్యే శిరీష దేవి కిమ్మలగడ్డ గ్రామంలోని రహదారికి శంకుస్థాపన చేశారు రంప ఎమ్మెల్యే వీడియోతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రహదారులు మెట్ల వేసిగాలికి వదిలేశారు కూటమి ప్రభుత్వ వచ్చిన తర్వాత మొట్టమొదటిసారిగా మండలంలోని మూడు కోట్ల 50 లక్షలతో కిమ్మలగడ్డ నుంచి ముర్లా వారి వీధి వరకు ఐదు కిలోమీటర్ల రహదారి పనులకు శుక్రవారం రంపచోడవరం ఎమ్మెల్యే చేతుల మీదుగా శంకుస్థాపనచేశారు గత ప్రభుత్వంలోఈ మెట్ల వేసిన రహదారిపై అనేక ప్రమాదాలు సంభవించాయని వాహనదారులు విద్యార్థులు ఈ రహదారిపై పడి ఎన్నో గాయాలు పాలు అయ్యారని ఇప్పటికీ ఈ రహదారికి మోక్షం కలిగిందని మీ కల నెరవేర్చడానికి ఎల్లవేళలా నేను కృషి చేస్తానని ఆమె తెలిపారు ఈ గ్రామాల్లో మంచినీటి సమస్యలు కూడా పరిష్కరిస్తానని త్వరలో ఇంటింటికి కులాయి ఏర్పాటును మీ సర్పంచ్ ద్వారా వేయిస్తానని ఆమె అన్నారు లోదొడ్డి గ్రామంలో రహదారికి శంకుస్థాపన నిర్వహించారు గ్రామాల్లోని ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని తగిన పరిష్కారం చేయిస్తానని ప్రజలకు హామీ ఇచ్చిన రంపచోడవరం ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు రాజకీయ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యా బాల మందిర్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు





**కొత్తపేట, పెన్ పవర్, జనవరి10:**డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం కొత్తపేట విద్యా బాల మందిర్ హైస్కూల్ లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. పాఠశాల ఆవరణలో ముగ్గులు గొబ్బెమ్మల తో అలంకరించారు. విద్యార్థులు అందరూ చక్కగా సంప్రదాయ దుస్తులు ధరించి పాఠశాల ప్రాంగణానికి అందం తీసుకు వచ్చారు. విద్యార్థినిలు కోలాటం ప్రదర్శించి ఆకట్టుకున్నారు. బసవన్నల ఆటలతో అందరూ ఎంతో ఆనందించారు. పాఠశాల కరస్పాండెంట్ అనురాధ పండుగ విశిష్టత గురించి వివరించారు. విద్యార్థులు అందరికీ సంప్రదాయ మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు నూకపేయి శివరత్నం, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన వైష్ణవ ఆలయాలు





**గోకవరం, పెన్ పవర్, జనవరి 10** : వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా శుక్రవారం మండలంలోని వైష్ణవ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తంటికొండ శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయం, గుమ్మళ్ళదొడ్డి గ్రామంలోని శ్రీ సత్యనారాయణస్వామి వారి ఆలయం,ఇతర వైష్ణవ ఆలయాలలో భక్తులు ఉత్తరద్వారంగుండా స్వామి వార్లను దర్శించుకున్నారు.తంటికొండ ఆలయంలో తెల్లవారుఝామున మూడు గంటలకు స్వామివారికి అభిషేకం నిర్వహించి నాలుగున్నర గంటలనుండి భక్తుల దర్శనార్థం ఉత్తర ద్వారం తెరిచారు. ఉదయం పదకొండు గంటలనుండి స్వామి వారి గ్రామోత్సవం నిర్వహించారు.జిల్లా ఏఎస్పీ చెంచురెడ్డి స్వామి వారిని దర్శించుకున్నారు.అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ ఛైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్నదొర, కార్యనిర్వహణాధికారి వడ్డాది సత్యనారాయణలు ఆలయ మర్యాదలతో స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను ఏఎస్పీ కి అందజేశారు.సుమారు నాలుగువేల మంది భక్తులు ఉత్తరద్వార దర్శనం చేసుకున్నారని,గోకవరం కు చెందిన భక్తులు పూసం వీరభద్రరావు దంపతుల సహాయంతో సుమారు ఐదువందల మంది భక్తులకు అన్నదానం నిర్వహించామని ఆలయ కార్యనిర్వహణాధికారి వడ్డాది సత్యనారాయణ తెలిపారు.

## సత్యదేవుని దర్శించిన ఎమ్మెల్యే సత్యప్రభ



**అన్నవరం, పెన్ పవర్, జనవరి 10 :** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరపుల సత్య ప్రభ శుక్రవారం అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయ ఉత్తర ద్వార తొలి దర్శనం చేసుకున్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే సత్య ప్రభ కు వేద పండితులు ఆశీర్వచనం అందించారు. నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆ సత్య దేవుని కోరుకున్నట్లు ఎమ్మెల్యే సత్య ప్రభ తెలిపారు.

## వెండి గజ వాహనంపై ఊరేగిన స్వామి అమ్మవార్లు



**అన్నవరం, పెన్ పవర్ ,జనవరి 10 :** ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా అన్నవరం సత్యదేవుడు అనంతలక్ష్మి అమ్మవారు శుక్రవారం రాత్రి వెండి గజ వాహనంపై విహరించారు. కొండ దిగువన తొలి పావంచాల వద్ద వెండి గజ వాహనంపై స్వామి అమ్మవార్లను వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించి ఆసీనులు గావించారు. దేవస్థానం ఈవో సుబ్బారావు దంపతులు టెంకాయ కొట్టి సేవను ప్రారంభించారు. గ్రామంలోని మెయిన్ రోడ్డు రైల్వే స్టేషన్ రోడ్డు ఈరంకి వారి వీధి మీదుగా గ్రామపుర వీధుల్లో వెండి గజ వాహనంపై విహరించి ప్రజలకు దర్శన భాగ్యం కల్పించారు.

## సిపిఐ ఎంఎల్ పార్టీ కార్యాలయంలో మండల మహిళా సంఘం ప్రెసిడెంట్ రాధా పుట్టినరోజు వేడుకలు



**సీతానగరం, పెన్ పవర్, జనవరి:10:**సీతానగరంమండల కేంద్రం జిల్లా సిపిఐ ఎంఎల్ పార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు అధ్యక్షతన సిపిఐ ఎంఎల్ పార్టీ మండల మహిళా సంఘం ప్రెసిడెంట్ కడితల రాధా 33వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల మహిళా సంఘం ప్రెసిడెంట్ రాధా కేక్ కట్ చేసి పార్టీ సభ్యులకు పంచారు. ఈ నేపథ్యంలోనే మందు గుండు సామాన్లు కాలుస్తూ సిపిఐ ఎంఎల్ పార్టీ సభ్యులు రాధకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలివెల వీరబాబు మాట్లాడుతూ గత 8 ఏళ్లుగా కడితల రాధా పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాలుపంచుకుంటూ పేద ప్రజలకు సేవా కార్యక్రమాలను అందిస్తున్నారని అన్నారు. సిపిఐ ఎంఎల్ పార్టీ బలోపేతానికి రాధా అందించిన కృషి గర్వించదగినదని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నందమూరి చిట్టి స్వామి,మండల అధ్యక్షుడు సిద్ధే నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న ఇద్దరు యువకులు అరెస్టు



**గోకవరం , పెన్ పవర్, జనవరి 10 :** స్కూటీపై గంజాయి తరలిస్తున్న ఇద్దరు యువకులను అరెస్టు చేసినట్లు స్థానిక ఎస్సై పవన్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.

జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ కు వచ్చిన సమాచారం మేరకు ఇచ్చిన ఆదేశాలతో డీఎస్పీ దేవకుమార్, సిఐ సత్యకిషోర్ పర్యవేక్షణలో గురువారం సాయంత్రం ఎస్సై పవన్ కుమార్ స్థానిక ఆర్టీసీ బస్టాండు వద్ద గంజాయిని స్కూటర్ పై తరలించేందుకు సిద్ధంగా ఉన్న గంగవరం మండలం కొత్తాడ గ్రామానికి చెందిన పొడుగు జయరాజు,నెల్లిపూడి గ్రామానికి చెందిన కొంజెర్ల ఈశ్వరవరప్రసాద్ లను అరెస్టు చేసి వారి వద్దనుండి సుమారు 6.250 కేజీల గంజాయిని, స్కూటర్ ను రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వీరిని రిమాండుకు తరలించనన్నామని స్వాధీనం చేసుకున్న గంజాయి సుమారు 31,250 రూపాయలు ఉంటుందని ఎస్సై తెలిపారు.

## కరాటంకి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే



**జీలుగుమిల్లి, పెన్ పవర్, జనవరి 10** :పోలవరం నియోజకవర్గం రథసారథి, డి సి సి బి మాజీ చైర్మన్ కరాటం రాంబాబు అందరికీ ఆదర్శమని పోలవరం ఎమ్మెల్యే చిరి బాలరాజు, పోలవరం నియోజకవర్గం జనసేన పార్టీ అధికార ప్రతినిధి గడ్డమణుగు రవికుమార్ లు అన్నారు .శుక్రవారం కరాటం రాంబాబు పుట్టినరోజు సందర్భంగా బుట్టాయిగూడెం లోని ఆయన ఇంటి వద్ద కి వెళ్లి శుభాకాంక్షలు చెప్పి తిరుపతి నుండి తెచ్చిన లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలవరం నియోజకవర్గ అభివృద్ధికి ఆయన ఎంతో సేవ చేశారని కొనియాడారు. సీనియర్ రాజకీయ వేత్తగా నియోజకవర్గంలోని మంచి పేరున్న నాయకుడిగా ఎదిగారన్నారు .ఎంతోమంది నాయకులకు ఆయన ఆదర్శమని అన్నారు. నియోజకవర్గంలోని కూటమి నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు.

# పశుపోషకులకు ప్రయోజనకరం గోకులం షెడ్లు



**సీతానగరం, పెన్ పవర్, జనవరి:10**:సీతానగరం మండలంలోరాపాక గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన పశువుల షెడ్డు (గోకులం) ను ముందుగా కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అనంతరం ఎమ్మెల్యేమాట్లాడుతూ రాజానగరం నియోజకవర్గంలో గోవుల సంక్రాంతి పండుగ ముందే వచ్చింది నేడు రాష్ట్రంలో రైతులందరికీ ముఖ్యంగా పాడిరైతులందరికీ పండగ దినోత్సవంగా భావించాలని పేర్కొన్నారు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులునారా చంద్రబాబునాయుడు విజన్ తో, ఉపముఖ్యమంత్రివర్యులుకొణిదెల పవన్ కళ్యాణ్ ఆశయ సాధనలో రైతులందరికీ మేలు జరగాలి అలాగే పాడి పంటలతో సమృద్ధిగా ఉండాలి

పల్లెలు పచ్చగా ఉండాలని తెలిపారు, ప్రతీ ఒక్కరూ సంక్రాంతి పండుగతో సంతోషంగా ఉండాలని కోరుకుంటూ నేడు రాష్ట్ర వ్యాప్తంగా గోకులం షెడ్డు ప్రారంభోత్సవం కార్యక్రమాన్ని ఉపముఖ్యమంత్రివర్యులుపవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గంలో ప్రారంభించడం జరుగుతుంది. మన రాజానగరం నియోజకవర్గానికి ఇప్పటి వరకు 200 గోకులాలు మంజూరు అయ్యాయని కొన్ని నిర్మాణాలు పూర్తి అయ్యాయని మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. కోరుకొండ, సీతానగరం, రాజానగరం మండలాల్లో 30 గోకులాలు ప్రారంభించి రైతులకు అందజేయడం జరుగుతుందని సంబంధిత అధికారులు, ఎనర్జీ ఎస్ ఎంపీడీఓ లు, ఇతర ప్రభుత్వ అధికారులు ఈ కార్యక్రమం పట్ల రైతులందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.. ఈ కార్యక్రమం ద్వారా పాడి పరిశ్రమ మరింత అభివృద్ధి చెందుతుందని, అలాగే రైతులకు ప్రభుత్వం అనేక ప్రోత్సాహకాలు అందిస్తున్నారని. ఇది మంచి ప్రభుత్వం అని రైతులు కొనియాడుతున్నారన్నారుసంక్రాంతి మాకు ముందే వచ్చింది.. గోకులం షెడ్ నిర్మాణంలో పశువులకు నీటి కుండీలు, దాణా తినడానికి సదుపాయాలు ఏర్పాటు చేసారని రైతులు పేర్కొన్నారన్నారు..

రాజానగరం నియోజకవర్గం వ్యవసాయ ఆధారిత ప్రాంతం కాబట్టి రైతులందరూ ఈ గోకులాల ద్వారా పాడి పరిశ్రమ ద్వారా అభివృద్ధి చెంది రానున్న రోజుల్లో ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు, మేకలు పెంపకం ద్వారా రైతులందరూ మరింత ఆదాయం పొందాలని ఆశిస్తున్నాన

ని ఈ సందర్భంగా తెలియజేసారు.. గోకులాలను మంజూరు చేసిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు మరొక్క సరి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## భక్తిపారవస్యంతో ముక్కోటి పూజలు....







**అనపర్తి,పెన్ పవర్,జనవరి 10.** ముక్కోటి ఏకాదశి పర్వదిన సందర్భంగా నియోజకవర్గంలోని వైష్ణవాలయాలు, శివాలయాలు, ఆంజనేయ స్వామి ఆలయాలలో భక్తిపార వస్యంతో భక్తులు పూజలు నిర్వహించారు. ఈ క్రమంలో అనపర్తి పాత ఊరులోని కొలువుదీరిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ జనార్ధన స్వామి వారికి ముక్కోటి ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని తులసి పత్రి, చామంతులతో భక్తుల గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి అమ్మవార్లను విశేషాలంకరణ గావించారు. భక్తులు ఉత్తర ద్వారం నుంచి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాల స్వీకరించారు. పొలమూరు మదన గోపాలస్వామి ఆలయంలో, రామవరం ఆంజనేయస్వామి ఆలయంలో, కుతుకులూరు వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారికి ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొందరు భక్తులు ముక్కోటి సందర్భంగా పూర్తి ఉపవాసం చేశారు. ప్రాత కాలం నుంచి భక్తులు దేవాలయాల బాటపట్టారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి తరించారు.

## తాళ్లూరులో ఘనంగా ముక్కోటి ఏకాదశి





**జగ్గంపేట(గండేపల్లి), పెన్ పవర్, జనవరి 10**: ముక్కోటి ఏకాదశి సందర్భంగా గండేపల్లి మండలం తాళ్ళూరు గ్రామంలో వెంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం తెల్లవారుజాము నుంచే భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. ఈసందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం హంస, గరుడ, ఆంజనేయ, సర్ప వాహనాలను గ్రామంలో బాజాభజంత్రీల మధ్య ఊరేగించారు. వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ ఈవో ఉనమట్ల రాజేష్, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ దాపర్తి సీతారామయ్య అన్ని విధాలుగా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా స్వామివారిని జనసేన ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ హాజరై స్వామి వారిని దర్శించుకుని ఊరేగింపులో పాల్గొన్నారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, టీడీపీ మండలాధ్యక్షుడు పోతుల మోహనరావు, కందుల చిట్టిబాబు తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు.

## రత్నగిరిపై ముక్కోటి ఏకాదశి వేడుకలు



● స్వామి అమ్మవార్లను దర్శించి తరించిన భక్తజనులు



**అన్నవరం, పెన్ పవర్, జనవరి 10 :** ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా అన్నవరం రత్నగిరిపై వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. తెల్లవారుజామున 5 గంటల నుంచి ఉత్తర ద్వార దర్శనానికి భక్తులను అనుమతించడంతో ఆలయం కిక్కిరిసిపోయింది. స్వామివారి ప్రధానాలయంలో ఉత్తర ద్వారం దగ్గర వివిధ సుగంధ భరితమైన పుష్పమాలికలతో అందంగా తీర్చిదిద్దిన వేదికపై శ్రీమహావిష్ణువు లక్ష్మీదేవి రూపంలో సత్యదేవుడు అనంతలక్ష్మి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను అందంగా అలంకరించి ఆసీనులు గావించారు. ఆలయ ప్రధాన అర్చకులు కోట సుబ్రహ్మణ్య శర్మ ఆధ్వర్యంలో అర్చకులు పండితులు స్వామి అమ్మవార్లకు సాంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అన్నవరం సత్యదేవుని ఆలయం ఎంతో ప్రాముఖ్యత ప్రసిద్ధి గావించడంతో పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అనంతలక్ష్మి సమేత శ్రీ సత్య దేవుడిని దర్శించి పునీతులయ్యారు. వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల జారీ విషయంలో తిరుమల తిరుపతి దేవస్థానం లో జరిగిన ఘటనపై ఇక్కడి దేవస్థానం అధికారులు అప్రమత్తమై భద్రతా విభాగం సిబ్బందిని ముందస్తు చర్యల్లో భాగంగా అప్రమత్తం చేశారు. కొండ పైన అడుగడుగునా పోలీసు సిబ్బందిని ఎస్పీఎఫ్ సిబ్బందిని దేవస్థానం గార్డులను భద్రతా చర్యల్లో భాగంగా అప్రమత్తం చేసి నిఘాను మరింత పటిష్టం చేశారు. స్వామివారి తూర్పు రాజగోపురం దగ్గర నుంచి ఉత్తర ద్వార దర్శనం పూర్తయి వెలుపలకు వచ్చేవరకు గార్డులను క్యూలైన్ల వద్ద నియమించారు. ఉదయం 5 గంటల నుంచి 8 గంటల వరకు ఉత్తర ద్వార దర్శనం వద్ద రద్దీ కొనసాగింది. ఆలయ ఏఈవో కొండలరావు పర్యవేక్షణలో క్యూలైన్లు వేగంగా జరిగాయి. ఎప్పటికప్పుడు దేవస్థానం ఈవో సుబ్బారావు క్యూలైన్లను ఇతర ప్రదేశాలను పర్యవేక్షణ చేస్తూ అధికారులను అప్రమత్తం చేశారు. తుని మండలం తేటగుంట శివారు గవరపేట నుంచి వచ్చిన చిన్నారుల కోలాట బృందం వీక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. సత్యదేవ నిత్య అన్నదాన పథకం ట్రస్టు ద్వారా సుమారు 50 లీటర్ల పాలను చిన్నారులకు పంపిణీ చేశారు.



## మల్లేపల్లిలో ఏకాహం



**జగ్గంపేట(గండేపల్లి), పెన్ పవర్, జనవరి 10:** గండేపల్లి మండలం మల్లేపల్లిలోని నీలికుండీలపేట రామాలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో మహిళలు ఏకాహం నిర్వహించి 24 గంటలు పాటు భజన కార్యక్రమాలు చేశారు. భారీ సంఖ్యలో భక్తులు భజన కార్యక్రమానికి హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి ప్రసాద వితరణ చేపట్టారు.

# సామాన్యుల నెత్తిన మద్యం పై మధ్యంతర భారం....



- ప్రతి క్వార్టర్ పై రూ. 10 అదనపు భారం..
- బెల్ట్ షాపులకు మరో రూ.10..
- మందుబాబులకు వెరసి ఏమ్మార్పి పై రూ.30నుంచి 50 అదనపు భారం....

**దేవీపట్నం,పెన్ పవర్,జనవరి10:**గత వైసిపీ ప్రభుత్వ మద్యం పాలసీ ని తప్పు బడుతూ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఇచ్చిన హామీ మేరకు టిడిపి ప్రభుత్వం చేపట్టిన సరికొత్త మద్యం పాలసీ పాత సీసాలో కొత్త సరుకు అన్న చందంగా మారింది. తొలిత అన్ని రకాల మద్యం పై ధరల నియంత్రణను చేపట్టి నాణ్యమైన మద్యం ను సామాన్యులకు అందుబాటులోకి తేవటం ఉమ్మడి కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రకటించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన మద్యం పాలసీ విధి విధానాల్లో మద్యం ప్రియులకు తాగకుండానే కిక్కేస్తుంది అంటే అతిశయోక్తి కాదు. అధికారంలోకి వస్తూనే ఇచ్చిన హామీల్లో ఒక్కొక్కటిగా తూట్లు పొడుస్తున్న ప్రభుత్వం వైసిపీ ప్రభుత్వం లో ఉన్న బూమ్ బూమ్ లు పోక పోగా మద్యాన్ని మరింత ప్రియం చేస్తూ సామాన్యులకు అందని ద్రాక్షలా మార్చిందంటే జగమెరిగిన సత్యం. మద్యం వ్యాపారులకు ప్రభుత్వం ముందు ప్రకటించిన లాభాల శాతం ను తగ్గించి ఇచ్చిన హామీని తుంగలో తొక్కి నష్టాలు నుంచి గట్టేకెందుకు సదరు వ్యాపారులు కొత్త పుంతలు తొక్కేలా చేసింది. సర్కార్ కొత్త పాలసీ విధానం తెస్తూనే రాజకీయ నాయకులు ప్రమేయం సంభంధిత శాఖల అధికారుల జోక్యం లేకుండా చేస్తూ తొలుత టిడిపి నేత గట్టి హెచ్చరికలు చేసిన విషయం విధితమే. ప్రభుత్వం ప్రకటించిన మద్యం ధరలకు నయా పైసా అదనం కాకుండా ప్రభుత్వం కు మచ్చ రాకుండా ఎటువంటి అవకతవకలు కు చోటు లేకుండా మద్యం విధానం ఉంటుందంటూ అధినేత ప్రకటించిన తెలిసిందే. అయితే మన్యంలో సిండికెట్లు నష్టాలను సరిచేసుకోవటానికి కొత్త పుంతలు తొక్కేలా చేసింది ప్రభుత్వం. రాష్ట్రంలో మూడు నెలల క్రితం మద్యం షాపులు నిర్వహణకు లాటరీ విధానం లో షాపుల కేటాయింపు జరగగా మద్యం అమ్మకాల్లో ఒక్కో రకం పై 9,35 శాతం లాభాలు దుకాణం దార్లకు ఇస్తుండగా గణనీయమమైన నష్టాలను వ్యాపారులు చవిచూడటం జరిగింది. ఈ విషయం ఆ నోటా ఆ నోటా ప్రభుత్వ పెద్దలు ఎక్సైజ్ శాఖ మాత్యులు కొల్లి రవీంద్ర దృష్టికి తీసుకెళ్లగా లాభలను ప్రభుత్వం 9.35నుంచి 13శాతానికి పెంచినట్టు తెలిసింది. అయినా మన్యంలో నష్టాలను చవి చూస్తున్న అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాలను సైతం భే ఖాతరు చేస్తూ మన్యంలో రాజకీయ పోలీస్ ప్రోహిబిషన్ అధికారులతో జరిపిన మంతనాలు ఒక కొలిక్కి వచ్చినట్టు తెలిసింది. దీని ద్వారా ప్రతి క్వార్టర్ పై షాపు వాళ్ళు రూ. పది అదనంగా వసూల్ చేస్తుండగా షాప్ ద్వారా అమ్మకాలు జరిపే బెల్ట్ షాప్ దారులు నుంచి మరో పది వసూళ్లు బెల్ట్ షాపులకు అనుమతులు ఇచ్చే సంభంధిత అధికారులకు అధిక మొత్తంలో నెల వారీ మామూళ్ల ఇచ్చేందుకు ఒక ఒప్పందానికి వచ్చినట్టు సమాచారం. దీని ద్వారా ప్రతి క్వార్టర్ కొనుగోలుపై సామాన్యులకు రూ. 30నుంచి రూ. 50 అదనపు భారం పడుతుంది. ఈ తాజా ఒడంబడిక తో మద్యం సామాన్యులకు మరింత ప్రియంగా మారనుంది. ఇప్పటికే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన ప్రభుత్వం పై మందుబాబులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మన్యం లోని రంపచోడవరం మారేడుమిల్లి అడ్డతీగల వై. రామవరం రాజఒమ్మంగి గంగవరం దేవీపట్నం మండలాల్లో నిర్వహించే సిండికేట్ గా జరుగుతున్నాయి. మన్యంలో నాటు సారా కుటీర పరిశ్రమగా మారిన నేపథ్యంలో మద్యం అమ్మకాలు లేక ప్రభుత్వానికి నెలవారీ చెల్లించే సొమ్మును సైతం కూడ పెట్టలేని పరిస్థితుల్లో దుకాణం దారులు ఉన్నట్టు తెలుస్తుంది. ఇటుచూసిన పది కిలోమీటర్లు దాటి సర్కారు షాపులకు వెళ్లలేని స్థితిలో నాటు సారా, తాటి కల్లు తాగి మత్తును కొన్నిటెకచుకుంటున్న మందు బాబులు అధిక ధరలతో బెల్ట్ షాపుల్లో కొనుగోలు చేసి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన సరికొత్త మద్యం పాలసీ అబాసుపాలు అయిందనటానికి ఇంతకంటే ఏం కావాలని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు.

## వాడపల్లి వెంకటేశ్వర స్వామి ని దర్శించుకున్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కుటుంబ సభ్యులు

జనసేన కొత్తపేట ఇంచార్జ్ బండారు శ్రీనివాస్





**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 10:**ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని వేకువ జామున కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కుటుంబ సభ్యులు జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్, వీరిని ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ వైకుంఠ వాసున్ని ఉత్తర దర్శనం అనంతరం ఆలయ అర్చకులు సత్యానందరావు కుటుంబ సభ్యులకు వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో కరుటూరి నరసింహారావు, ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్ ), కంఠంశెట్టి శ్రీనివాస్, వంటిపల్లి పాపారావు, మైగపుల గురవయ్య నాయుడు, ఎపుగంటి వెంకటేశ్వరరావు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరుమల వెంకటేశ్వరున్ని దర్శించుకున్న ఎమ్మెల్యే నెహ్రూ కుటుంబం



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 10:** వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల శ్రీవారిని శుక్రవారం జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ మణి దంపతులు, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి దంపతులు, నెహ్రూ మనవడు జ్యోతుల అనీష్ నెహ్రూ, జ్యోతుల నెహ్రూ కుమార్తె అల్లుడు తోట సునీత సర్వారాయుడు దంపతులు ఉత్తర ద్వారం ద్వారా శ్రీవారిని దర్శనం చేసుకున్నారు. బంగారు వాకిలిలోని బంగారు రథాన్ని కూడా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ పది రోజుల పాటు ఉత్తర ద్వార దర్శనం కల్పిస్తూ టీటీడీ నిర్ణయం తీసుకుందన్నారు. దర్శనం కోసం ఏర్పాటు చేసిన టోకెన్ల కేంద్రంలో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారని ఆ విషాద ఘటన చాలా బాధాకరమని వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానన్నారు.

## ఘనంగా ముగిసిన త్యాగరాజ ఆరాధనోత్సవాలు...





**అనపర్తి,పెన్ పవర్,జనవరి 10:**అనపర్తి శ్రీ శారదా సంగీత కళా సమితి వారి 26వ త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు ఘనంగా వస్తాయి. చివరి రోజు అయిన

శుక్రవారం రాత్రి శివశ్రీ నృత్యకళానికేతన్ వారి శాస్త్రీయ కూచిపూడి నృత్య ప్రదర్శనలు వైభవంగా జరిగాయి. తేతల ఉపేంద్రరెడ్డి, అనపర్తి పౌల్ట్రీస్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో "శివశ్రీ నృత్య కళానికేతన్, శ్రీకాకుళం" గురువర్యులు నాట్యప్రవీణ డా. శ్రీకాంత్ రఘుపాత్రుని మరియు శిష్యబృందం వారిచే శాస్త్రీయ కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కూచిపూడి నృత్యరూపకాలైన గిరిజా కళ్యాణం, దశావతార రూపిణి, శ్రీనివాస కళ్యాణం, నారాయణ తీర్థుల తరంగం మొదలగు నృత్యాంశాలను ప్రేక్షకులకు నయనానందకరంగా ప్రదర్శించి మెప్పించారు.

వీరికి విద్వాన్ కుమార సూర్యనారాయణ, విదుషి కరి యామిని కృష్ణ గాత్రంతో, నట్టువాంగం పై విద్వాన్ డా. శ్రీకాంత్ రఘుపాత్రుని, మృదంగం పై విద్వాన్ ఎన్. ఫణికుమార్, వాయులీనం పై విద్వాన్ పి. ఆంజనేయులు, వేణువుతో విద్వాన్ ఎస్. కుమార్ బాబు సహకారాన్ని అందించారు. కార్యక్రమానంతరం శ్రీకాంత్ రఘుపాత్రుని, శిష్యబృందం మరియు సహవాద్యకరులను తేతల ఉపేంద్రరెడ్డి, తేతలి సత్యసాయి రామారెడ్డి, శ్రీ శారదా సంగీత కళాసమితి సభ్యులు తదితరులు సన్మానించారు. గత ఎనిమిది రోజులుగా శ్రీ శారదా సంగీత కళాసమితి ఆధ్వర్యంలో శ్రీ త్యాగరాజ ఆరాధనోత్సవాలు అత్యంత ఘనంగా జరిగాయని పలువురు వక్తలు, శ్రోతలు, ఆహూతులు కొనియాడారు. తేతలి శ్రీ సత్యసాయి రామారెడ్డి, ఎం.ఎస్ జనరల్ సర్జన్, అతిథిగా హాజరైన ఈ కార్యక్రమానంతరం కీ.శే. శ్రీ నల్లమిల్లి బుల్లిరెడ్డి జ్ఞాపకార్థం వారి సతీమణి సుశీల వితరణతో సభకు విచ్చేసిన వారందరికీ ప్రసాదం అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమాలలో సమితి అధ్యక్షులు తమలంపూడి చిన్న ఆదిరెడ్డి, ఉపాధ్యక్షులు నల్లమిల్లి మురళీమోహన బాలకృష్ణారెడ్డి, కార్యదర్శి రఘునాథరెడ్డి , సహాయ కార్యదర్శులు కొవ్వూరి సత్యనారాయణ రెడ్డి(సక్కు), మారెళ్ళ శ్రీకృష్ణ ఫణీంద్ర, కోశాధికారి వెంకట మునేశ్వర్ రెడ్డి, సమితి సభ్యులు బివివి రమణ, ఎల్ ఫణి కుమార్, కొవ్వూరి వెంకటరెడ్డి, కర్రి వెంకట రామకృష్ణారెడ్డి, కర్రి వెంకటరెడ్డి, పాలి ఆంజనేయులు, సత్తి రామారెడ్డి, తాడి శ్రీనివాసరెడ్డి, కర్రి శ్రీచంద్ర శేఖర రెడ్డి, చీకట్ల బూరయ్య, కర్రి అశోక చక్రవర్తి పాల్గొన్నారు.




## 18న జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష




**పెద్దాపురం, పెన్ పవర్, జనవరి 10 :** 2025-26 విద్యా సంవత్సరంలో 6వ తరగతిలో ప్రవేశానికి సంబంధించి ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఉన్న 37 కేంద్రాల్లో ఈనెల 18న ఉదయం 11: 30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 వరకు జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు విద్యాలయ ప్రిన్సిపాల్ కె. రామకృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష రాసేందుకు 8,971 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు చెప్పారు. వీరంతా నవోదయ.జివో వి.ఇన్ వెబ్ సైట్ కు వెళ్లి రిజిస్ట్రేషన్ నంబరు, పుట్టినతేదీ నమోదు చేసి హాల్ టికెట్ పొందవచ్చని సూచించారు. మరింత సమాచారం కోసం 9441008830,9440419142, 9247829557, 9100678034, 9440554832 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## సర్వ మానవాళికి ఆదర్శం సీతారాముల చరిత.





**ఏలేశ్వరం, పెన్ పవర్, జనవరి 10:** సర్వ మానవాళికి ఆదర్శం సీతారాముల చరిత అని ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ అన్నారు. మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో నిర్వహిస్తున్న సీతారాముల కళ్యాణం మహోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా శుక్రవారం విచ్చేశారు. ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని ప్రతి యేటా నిర్వహిస్తున్న సీతారాముల కళ్యాణ మహోత్సవం లో పాల్గొని సత్యప్రభ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కల్యాణోత్సవ కార్యక్రమాల్లో స్థానిక ఎన్డీఏ శ్రేణులతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ప్రజలకు అందుబాటులో ఉండిసత్వర సేవలందించాలి

అధికారులకు రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆదేశం






**సీతానగరం, పెన్ పవర్, జనవరి:10:**ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ.. సత్వర సేవలు అందించాలని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. శుక్రవారం సీతానగరం మండలంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం వారం నాడు ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అధికారులు ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండిపారదర్శకమైనసేవలందించాలని సూచించారు. ప్రజలే దేవుళ్ళనివారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మండలంలో ఉన్న వ్యవసాయ, విద్యా, పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్యం, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఇలా పలు శాఖల అధికారులతో ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ చర్చించారు. ముఖ్యంగా త్రాగునీరు, వీధిలైట్లు, రోడ్లు, డ్రైనేజీల వంటి సమస్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పేర్కొన్నారు. ఉపాధి హామీ పనుల గురించి సమీక్షించారు. సమస్యల పరిష్కారంలో అలసత్వం గానీజాప్యం గాని లేకుండా చూడాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధించి పలు మార్గదర్శకాలను అధికారులకు సూచించారు ఈ సమావేశంలో జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీడీఓ యం.భారతి , ఎమ్మార్వో అంకం శ్రీనివాస్ , సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, సెక్రటరీ లు, విఆర్వోలు, మండల గ్రామస్థాయి అధికారులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి పూజలు

**పెద్దాపురం, పెన్ పవర్, జనవరి 10 :** పెద్దాపురం పట్టణ, మండల పరిధిలో గల గ్రామాల్లో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు ఉదయం నుంచి స్వామి వారిని ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకున్నారు. పెద్దాపురం పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయం, శ్రీకృష్ణ మందిరం, రామాలయాలు, కట్టమూరు శ్రీకేశవ పట్టాభి రామస్వామి, తొలి తిరుపతి శ్రీశృంగార వల్లభస్వామి, జగన్నాథస్వామి, జి. రాగంపేట వేణుగోపాలస్వామి ఆలయాల్లో స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, తిరుమంజనం, విష్ణుసహస్రనామ, భగవద్గీత పారాయణాలు, తదితర పూజా కార్యక్రమాలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు, ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు విస్తృతంగా ఏర్పాట్లు చేశారు.



# త్రాగునీటి సమస్యలు లేకుండా చూడడమే ప్రభుత్వ లక్ష్యం-ఎమ్మెల్యే బండారు.





**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 10:** మండలంలో ప్రతి గ్రామంలోనూ త్రాగునీటి సమస్యలు లేకుండా చెయ్యాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం ఆలమూరు మండలంలోని బడుగువానిలంక గ్రామంలో 39.60 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న 60 వేల లీటర్ల సామర్థ్యం గల ఓఎచ్ఎస్ఆర్ వాటర్ ట్యాంక్ పనులకు వారు భూమి పూజ చేసి ప్రారంభించి మాట్లాడారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.ఈ హామీలలో భాగమైన ఇంటింటికీ తాగునీరు అందించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. అనంతరం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన గోకులం షెడ్డులను ప్రారంభించారు. పాడి రైతులకు అండగా నిలిచేందుకు ఈ గోకులం పథకం ఉపయోగపడుతుందన్నారు.గ్రామంలో మూడు గోకులం షెడ్డులను ప్రారంభించామని మండలంలో 49 గోకులాలు మంజూరు చేశామని, అందులో 22 పూర్తి చేసామన్నారు. మిగిలిన షెడ్యూలను నెలాఖరులోగా పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మరిడమ్మ సన్నిధిలో జిల్లా జడ్జి పూజలు



**పెద్దాపురం, పెన్ పవర్, జనవరి 10 :** భక్తుల పాలిట కొంగుబంగారంలా విరాజిల్లుతున్న పెద్దాపురం పట్టణంలో కొలువైన మరిడమ్మ అమ్మవారిని కాకినాడ అదనపు జిల్లా జడ్జి జి. చంద్రమౌళీశ్వరి శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆమెకు దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం వేద పండితుల బృందం ఆమెకు ఆశీర్వచనం చేసి ప్రసాదాన్ని అందజేశారు.

## మరిడమ్మ సన్నిధిలో వైభవంగా స్వర్ణ పుష్పార్చన



**పెద్దాపురం, పెన్ పవర్, జనవరి 10 :** పెద్దాపురం పట్టణంలో కొలువై ఉన్న మరిడమ్మ దేవస్థానంలో శుక్రవారం అమ్మవారికి స్వర్ణ, రజత పుష్పాలతో ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. వేకువజామున నిత్య కైంకార్యాలు నిర్వహించిన అనంతరం ఉత్సవమూర్తులను మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ గర్భగుడి నుంచి ఆస్థాన మండపానికి తీసుకొచ్చారు. మండపంలోని ప్రత్యేక వేదికపై అమ్మవారిని అధిష్టింపచేసి వేదపండితుల పవిత్ర మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారి ప్రసాదాన్ని భక్తులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మి, ఆలయ సిబ్బంది, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభగల విద్యార్థులను ప్రోత్సహించాలి



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 10:**విద్యార్థి దశలో వారు ఆశక్తి చూపిస్తున్న విధానాలకు ప్రోత్సహించి వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీయాలని కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ అన్నారు.ఆయన ఆలమూరు మండలంలోని నర్సిపూడి గ్రామంలో శ్రీవిద్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో డైరెక్టర్ కామిరెడ్డి గాంధీ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో పాల్గొని ప్రతిభగల విద్యార్థులకు బహుమతులను అందజేశారు. శ్రీవిద్య పబ్లిక్ స్కూల్ కు చెందిన 9 మంది విద్యార్థులు ఇటీవల జాతీయ స్థాయిలో లీట్ గ్రూప్ నిర్వహించిన పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులను అలాగే ఇటీవల మండల స్థాయిలో జరిగిన సైన్స్ ఫేర్ లో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులను అభినందించి వారికి ప్రోత్సాహక బహుమతులను బండారు శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు నిర్వహించిన నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హెచ్చరికలు,సూచనలు ఇప్పుడు ఇస్తాం.. సంక్రాంతి మూడురోజులు పట్టించుకోం





- నిబంధనలు సంక్రాంతి మూడు రోజులకు వర్తించవా ?
- మూడురోజులు కనిపించని అధికారులు, ఖాకీలు
- మూడురోజులు కోడి పందాలకు అనుమతి ఎవరు ఇస్తున్నారు?

**గోకవరం, పెన్ పవర్, జనవరి 10 :** సంక్రాంతి పండుగ సమయంలో జూద క్రీడలకు,కోడిపందాలకు వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు యువత దూరంగా ఉండాలని, వాలీబాల్, క్రికెట్ వంటి క్రీడలతో పండుగను ఆహ్లాదకర వాతావరణంలో ఆనందంగా జరుపుకోవాలని మండలంలోని అధికారులు, పోలీసులు గ్రామగ్రామాన సమావేశాలు నిర్వహించి సూచనలు, హెచ్చరికలు చేయడం గత కొన్ని సంవత్సరాలుగా ఒక ఫార్సుగా మారిపోయిందని కొందరు అభిప్రాయపడుతున్నారు.ప్రతీ ఏటా సంక్రాంతి మరో పదిహేను రోజులు ఉందనగా పోలీసులు, అధికారులు కోడిపందాలు ,జూదక్రీడలపై ఉక్కుపాదం అంటూహెచ్చరికలు చేస్తూ కొందరిపై బైండోవర్ కేసులు పెడుతూ, అక్కడక్కడా కోడిపందాలపై దాడులు, నిర్వాహకులు ఏర్పాటు చేసుకున్న కోడిపందాల బరులు దున్నేయడం వంటి చర్యలు చూస్తుంటే ఈ ఏడాది కోడిపందాలు,జూదక్రీడలు ఖచ్చితంగా జరగవేమో అని నమ్మేస్తుంటామని ఈ సూచనలు, హెచ్చరికలు అన్నీ భోగి పండుగ ఉదయం వరకే ఉంటాయని బాధపడుతుంటామని వారు వాపోతున్నారు.

ఏమవుతుందో ఏమో, వాస్తవానికి అధికారులు అనుమతులు ఇస్తారో లేదో తెలియదు కానీ భోగిపండుగరోజు మధ్యాహ్నం నుండి ఎవరో ఆదేశాలు జారీ చేసినట్లు కోడి పందాలు,జూదక్రీడలు ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రారంభమైపోతుంటాయని వారు చెబుతున్నారు.నిర్వాహకులు భారీ టెంట్లు,బారికేడ్లు, ఫెన్సింగ్ వేసి కోడిపందాలను ప్రత్యక్ష ప్రసారం కూడా చేస్తుంటారని అసలు ఇటువంటి చర్యలకు ఎవరు అనుమతులు ఇస్తున్నారో ఎవరికీ తెలియదని కోడిపందాలు, జూద క్రీడలు జరుగుతున్న సమయంలో గొడవలు సర్వసాధారణంగా జరుగుతుంటాయని అయితే ఆ సమయంలో అధికారులు, పోలీసులకు ఫోన్ చేస్తే మాత్రం ఎటువంటి స్పందన రాదని వాపోతున్నారు.

హైకోర్టు ఆదేశాలతో జంతుహింస, కోడిపందాలు నివారించడానికి గ్రామస్థాయి, మండలస్థాయి బృందాలు ఏర్పాటైనట్లు సమాచారం ఉందని అయితే తాము ఆ బృందంలో ఉన్నట్లు తెలియదని సభ్యులే చెబుతున్నారని వారు అంటున్నారు.ప్రతి సంక్రాంతి పండుగలా కాకుండా ఈ సంక్రాంతికైనా చట్టవ్యతిరేక క్రీడలు జరుగకుండా అడ్డుకోవాలని అధికారులను, పోలీసులను సామాన్య ప్రజలు కోరుతున్నారు.

# మధ్యలో చదువు ఆపిన యువతులకు ఉపాధి



తాసిల్దార్ శ్రీనివాసరావు



**గంగవరం ,పెన్ పవర్ ,జనవరి 10:**11 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల లోపు చదువు మానేసిన యువతులకు కిశోర వికాసం ద్వారా స్వయం ఉపాధి కి జరుగుతుందని తాసిల్దార్ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో కిశోర వికాసం పై బాలికలు , వారి తల్లిదండ్రులతో సిడిపిఓ లక్ష్మి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన తాసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో రామకృష్ణ పిహెచ్సి వైద్యాధికారిణి డాక్టర్ భావన అవగాహన కల్పించారు. విద్య లేదా టైలరింగ్ కంప్యూటర్ శిక్షణ ఇప్పించడం జరుగుతుందన్నారు. అనంతరం బాలికలకు డాక్టర్ భావన వైద్య పరీక్షలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఎంఈఓ మల్లేశ్వరరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ సత్యవతి, జయలక్ష్మి ,హెడ్ కానిస్టేబుల్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆరు నెలలు నిండిన పిల్లలందరికీ ఆధార్ నమోదు చేయించాలి



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 10:** ఆరు నెలలు దాటిన చిన్నారులందరికీ ఆధారు నమోదు చేయించడం తప్పనిసరి అని ఐసిడిఎస్ సిడిపిఓ ఎం పూర్ణిమ తెలిపారు. శుక్రవారం మండలంలోని మల్లిశాల అంగన్వాడీ కేంద్రం 3 ను ఐసిడిఎస్ సిడిపిఓ పూర్ణిమ, జగ్గంపేట ఎంపీడీఓ చంద్రశేఖర్, ఈఓపిఆర్డి, ఎమ్ ఎస్ భాస్కరరావు, గ్రామ సర్పంచ్ సర్వసిద్ధి నూకరత్నం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి పూర్ణిమ అధ్యక్షతన గర్భవతులకు, బాలింతలకు సమావేశమును ఏర్పాటు చేశారు. ప్రతీ అంగన్వాడీ కేంద్రములో ఉన్న ఆరు నెలల నుండి ఆరు సంవత్సరాల వయసు కలిగిన పిల్లలందరికీ ఆధార్ కార్డులు నమోదు చేయించాలన్నారు. అలాగే అంగన్వాడీ కేంద్రములో ఆర్గానిక్ పంటలు పండించే పోషణ వాటికను ఏర్పాటు చేశామని, ఎటువంటి పురుగు మందులు కొట్టకుండా తాజా గా ఉండే ఆకుకూరలను, కూరగాయలను పండించి అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు ఉపయోగించడమే కాకుండా గర్భవతులకు, బాలింతలకు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్వసిద్ధి లక్ష్మణ రావు, రాజపూడి సెక్టార్ సూపర్వైజర్ అమ్మాజీ, అంగన్వాడీ కార్యకర్త జి.కామేశ్వరి, హెల్పర్ చంటమ్మ, పిల్లలు పాల్గొన్నారు.

## సనాతన ధర్మం హిందూ ఆధ్యాత్మికతకు పునాది



**సామర్లకోట, పెన్ పవర్, జనవరి 10 :** సనాతన ధర్మం హిందూ ఆధ్యాత్మికతకు పునాదని, శాశ్వతమైన, అందరికీ వర్తించే సూత్రాలను అది ప్రవచిస్తుందని సనాతన ధర్మ గీతా ప్రచారకులు, భగవద్గీత ప్రచార సేవాసమితి అధ్యక్షులు మల్లిఖార్జునస్వామి అన్నారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని సామర్లకోట మండలం గొంచాల గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీరామ ఏకాహంలో భాగంగా సనాతన ధర్మంపై నిర్వహించిన ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ సనాతన ధర్మం రాతిలోనూ, ప్రాణిలోనూ అలాగే గాలి, నీరు, నింగి, నేల, నిప్పులోనూ భగవంతుడిని చూడాలని ప్రబోధిస్తుందని, అలాంటి సంస్కృతిని మనం కాపాడుకోవాలని అన్నారు. సనాతన ధర్మం బాగుంటేనే లోకం అంతా బాగుంటుందని, ఈ ధర్మంలో తాను, తన కుటుంబం బాగుపడాలనేది కాకుండా సర్వేజనాః సుఖినో భవంతు అని ఉంటుందని ఇదే ధర్మం ప్రధాన అంశమన్నారు. భారతీయ సనాతన ధర్మం ఎంతో సమున్నతమైనదని దానిని పరిరక్షించుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో చోడిశెట్టి చినజోగారావు, కోలా వీర రాఘవరావు, పేర్నీడి సత్యనారాయణ, దామిశెట్టి రాము, అమజాల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి వెంకన్న ను ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న మంత్రి సుభాస్





**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 10:** కోనసీమ తిరుమల వెంకటేశ్వర స్వామిని ముక్కోటి ఏకాదశి పర్వదినాన కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఏడువారాల వెంకన్న దర్శనం చేసుకున్నారు. వీరిని ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు ఆశీర్వచనం అందించగా ఆలయ డిప్యూటీ కమిషనర్ ఎంఎస్ చక్రధర్ రావు, స్వామివారి చిత్రపటం అందజేస్తారు. ఈ మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్) కరటూరి నరసింహారావు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కల్యాణి కుటుంబానికి మూడువేలు అందజేత




**వి.ఆర్.పురం పెన్.పవర్.జనవరి.10:**మండలంలోని వి.ఆర్.పురం అంబేద్కర్ కాలనీ గ్రామానికి చెందిన అల్లాడి కల్యాణి ఇటీవల మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న చింతూరు ఆయుర్వేద వైద్యులు జామాల్,ఖాన్,ట్రస్ట్ సభ్యులు ద్వారా శుక్రవారం కల్యాణి కుటుంబానికి మ్డుడువేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా కల్యాణి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ విలీన మండలాల్లోని మద్య తరగతి కుంటుంబాలకు చెందిన పేద ప్రజలు ఎవరైనా మృతి చెంది నట్లేయితే సమాచారం తెలుసుకొని ఆకుటుంబాలకు చేయూత నిస్తు ఆర్థిక సహాయం చేస్తున్న మంచి మనస్సు ఉన్న మనిషి చింతూరు ఆయుర్వేద వైద్యులు జమాల్,ఖాన్,అంటూ కొనియాడారు.

కల్యాణి కుటుంబ సభ్యులు జమాల్,ఖాన్,కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ముత్యాల రామారావు,సర్పరాజ్,ఆచంట శ్రీనువాస్,ముత్యాల శంకర్.ముత్యాల జలబాబు,పురోహితులు మల్లాది శేఖర్ శాస్త్రి,విష్ణుమూర్తి,తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతి



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 10:** ఆలమూరు మండలంలోని చొప్పెల్ల గ్రామంలో శుక్రవారం 216 (ఏ) నెంబర్ గల జాతీయ రహదారి పై బస్ షెల్టర్ లో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందారు. ఆలమూరు ఎస్ఐ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం గుర్తు తెలియని మృతిదేహం ఉందని గ్రామ విఆర్ఓ ఫిర్యాదు చేశారని చెప్పారు. సుమారు 45 సంవత్సరాల వయస్సు కలిగిన వ్యక్తి కొద్ది రోజులుగా సమీప గ్రామాల్లో భిక్షాటన చేస్తూ తిరిగేవాడని స్థానికులు చెబుతున్నారన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్ట్మార్టం నిమిత్తం మండపేట ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. పై వ్యక్తి ఆచూకీ తెలిసినవారు ఈ క్రింది ఫోన్ నెంబర్లకు తెలియచేయాలన్నారు. 9440904849,9440796527

# అంగన్వాడి సెంటర్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు



**కాకినాడ,పెన్ పవర్ జనవరి 10 :** ఐసిడిఎస్ కాకినాడ అర్బన్ ప్రాజెక్ట్ దుమ్ములపేట సెక్టర్ కోడ్ నెంబర్ 52 అంగన్వాడి సెంటర్ లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకినాడ అర్బన్ ప్రాజెక్ట్ సిడిపిఓ జ్యోతి పాల్గొని చిన్నారులకు , తల్లులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలకు విలువనిస్తూ భావితరాలకు సంక్రాంతి విశిష్టతను అందించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. చిన్నారులకు సంక్రాంతి పర్వదినం కోసం వివరించి స్వయంగా వంటకాలు చేసి అందరికీ పంపిణీ చేశారు. చిన్నారుల సంప్రదాయ వస్త్రధారణతో కూడిన పలు వేషధారనలు, భోగి పళ్ళు, గాలిపటాలు ఎగురేయించడం అందర్నీ ఆకట్టుకున్నాయి. అదేవిధంగా చిన్నారుల తల్లులకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో దుమ్ములపేట సెక్టార్ సూపర్వైజర్ దయామని, అంగన్వాడీ టీచర్లు లక్ష్మి జయసుధ, కృష్ణకుమారి, భవాని, అపర్ణ, జయినా బేగం, వసంత తదితరులు పాల్గొన్నారు.

## 32, 33 డివిజన్లలో పర్యటించిన కమిషనర్ భావన

పారిశుధ్య పనుల తనిఖీ




**కాకినాడ.పెన్ పవర్ జనవరి 10 :** స్మార్ట్ సిటీ కాకినాడను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత నగర ప్రజల అందరిపైనా ఉందని, పారిశుధ్య నిర్వహణ విషయంలో సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని కమిషనర్ భావన అన్నారు. పారిశుధ్య తనిఖీల్లో భాగంగా శుక్రవారం తెల్లవారు జామునే.. కమిషనర్ భావన నగరంలో పర్యటించారు. 32, 33 డివిజన్లలో సీసీ థియేటర్, ఆనంద్భారతి రోడ్డు, రామకృష్ణారావు పేట, లచ్చిరాజు వారి వీధి ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ పనులను పరిశీలించారు. రహదారులను శుభ్రపరచడం, డ్రెయిన్లలో చెత్త తొలగింపు, ఇంటింటా చెత్త సేకరణ జరుగుతున్న తీరును గమనించారు. చెత్త సేకరణ ఎలా జరుగుతున్నదీ అక్కడ ఉన్న సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. చెత్త సేకరణ వాహనాల రాకపోకల సమయాలను పరిశీలించారు. వాహనాల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య నిర్వహణ విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం ప్రదర్శించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్,శానిటరీ సూపర్వైజర్, ఇన్స్పెక్టర్లు కమిషనర్ వెంట ఉన్నారు.

## చిన్న వెంకన్నను దర్శించుకున్న కూటమి నాయకులు




**గోపాలపురం,పెన్ పవర్ నవంబర్ 10** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గంలోని ద్వారక తిరుమల లో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం శుక్రవారం భక్తులతో కిట కిటలాడింది. వైకుంఠ ఏకాదశి ప్రత్యేక రోజులు పురస్కరించుకొని ఉత్తర ద్వార దర్శనం భక్తులకు లభించింది. రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరి, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు లు ఉత్తర ద్వారం ద్వారా ఆలయంలోకి ప్రవేశించి స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు భక్తులతో మాట్లాడారు. ఆలయంలో భక్తులకు ఏర్పాటు చేస్తున్న సౌకర్యాలు, దర్శనం విషయంలో తలెత్తే సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆలయ ప్రాంగణం వెంకటేశ్వర స్వామి వారి నామంతో దద్దరిల్లింది. ఉత్తర ద్వార దర్శనం కోసం భక్తులు తెల్లవారుజామున 3 గంటల నుండి ఆలయ ప్రాంగణంలో క్యూ కట్టారు. అయితే 10 వ తేదీ నుండి 19 వ తేది వరకు భక్తులకు వైకుంఠ దర్శనాన్ని ఆలయ అధికారులు కల్పిస్తారు. మొదటి రోజు శుక్రవారం కావడంతో భక్తులు పూజాది కైంకర్యాలు చేయించుకోవడానికి అధిక సంఖ్యలో తరలివచ్చారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు సహకరించాలి

**గంగవరం, పెన్ పవర్ ,జనవరి 10:** గ్రామాల్లో బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తాసిల్దార్ శ్రీనివాసరావు ఎంపీడీవో పి జి రామకృష్ణ సూచించారు. శుక్రవారం తాసిల్దార్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండల స్థాయి బాల్య వివాహాల నిరోధక కమిటీ సమావేశం జరిగింది. గ్రామస్థాయిలో బాల్య వివాహాలు జరగకుండా అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. మండలంలో గత నెల ఒక బాల్య వివాహం జరగకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ లక్ష్మి, ఎంఈఓ మల్లేశ్వరరావు , వైద్యాధికారిణి డాక్టర్ భావన, ఐసిడిఎస్ సూపర్వైజర్లు సత్యవతి, జయలక్ష్మి, హెడ్ కానిస్టేబుల్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# రక్తదానం ప్రాణదానంతో సమానం






డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి

**కాకినాడ.పెన్ పవర్ జనవరి 10 :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటుచేసి రక్త దానం చేసినట్లు ఆదిత్య డిగ్రీ , పీ జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలకు చెందిన 63 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధ్యాపకులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ కు రక్తదానం చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల సెక్రటరీ, కాకినాడ ఐ ఆర్ సి ఎస్ వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి రిబ్బన్ కత్తిరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా డాక్టర్ సుగుణారెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన విద్యార్థులను అభినందించారు. ఒక వ్యక్తి రక్తదానం వలన నలుగురి ప్రాణాలు కాపాడవచ్చు అని, అన్నిటికంటే గొప్ప దానం రక్తదానమని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువ స్త్రీ పురుషుల నుండి 65 సం.ల వయో వృద్ధుల వరకు వైద్య పరిక్షల అనంతరం రక్త దానానికి అర్హులు అని అన్నారు. అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ కళాశాలలో చదువుతోపాటు సమాజ సేవకు ప్రాధాన్యత ఇస్తామని, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎప్పటికప్పుడు రక్తదానం చేస్తూ ఉంటారని అన్నారు. రక్తదానం చేస్తున్న విద్యార్థులను అభినందించారు.

బ్లడ్ బ్యాంకులలో రక్త నిల్వలు తగ్గుతున్న ప్రతిసారి రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ రక్తదానం చేస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రసాద్, ప్రిన్సిపాల్స్ కె కరుణ, డి.బ్యూలా,మహమ్మద్ షాహిద్దీన్, సి.సత్యనారాయణ, క్యాంపస్ ఇన్చార్జి మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు,సురేఖ, ఎం శ్రీనివాసరావు అధ్యాపకులు,బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్స్,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# వైష్ణవాలయాలకు పోటెత్తిన భక్తులు





**కాకినాడ.పెన్ పవర్ జనవరి 10 :** ముక్కోటి ఏకాదశి సందర్భంగా శుక్రవారం కాకినాడ నగరంలో ఉన్న పలు వైష్ణవాలయాలకు భక్తులు భారీ ఎత్తున వచ్చి స్వామివారిని దర్శించుకుని పునీతులయ్యారు. వైష్ణ భక్తులు అత్యంత పవిత్రంగా ముక్కోటి ఏకాదశి రోజున వెంకటేశ్వర స్వామి వారి ఆలయాలతో పాటు రామాలయాలకు అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు వేడుకుంటారు. తమకు తమ కుటుంబ సభ్యులకు ఏ విధమైన ఆటంకాలు రాకుండా చూడాలని స్వామివారికి పూజలు చేశారు. నగరంలో ఉన్న గాంధీ నగర్ వెంకటేశ్వర స్వామి,వెంకట్ నగర్లో ఉన్న వెంకటేశ్వర స్వామి, సర్పవరం జంక్షన్లో గల వెంకటేశ్వర స్వామి,భావన్నారాయణ స్వామి, జగన్నాధపురం వెంకటేశ్వర స్వామి ఇలా అన్ని ఆలయాల్లో భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకున్నారు. భక్తులకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా ఆలయ ఈవోలు, సిబ్బంది కూటమికి చెందిన పలువురు నాయకులు భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు.

ఆలయ ఈవో సిహెచ్ ఎస్ ఎన్ ఎస్ శ్రీనివాస్,కాకినాడ గాంధీనగర్ 41వ వార్డు జనసేన పార్టీ ఇంచార్జ్ వాసిరెడ్డి సత్యకుమార్, టిడిపి పార్టీ 41వ వార్డు ఇంచార్జ్ జొన్నాడ వెంకటరమణ, బిజెపి పార్టీ 41వ ఇంచార్జ్ కె. చలపతిరావు

ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పండుగను సాంప్రదాయంగా జరుపుకోవాలి.





ఎస్ ఐ.జయబాబు..

ర్యాలీ ద్వారా తెలియపరుస్తున్న రెవెన్యూ మరియు పోలీస్ సిబ్బందికి

**టీ నరసాపురం, పపెన్ పవర్,జనవరి 10:** జిల్లా కలెక్టర్ , ఎస్ పి ఆదేశాల మేరకు మండలంలో సంక్రాంతి పండుగను సాంప్రదాయ పద్ధతిలో జరుపుకోవాలని ఎస్ ఐ జయబాబు తెలిపారు .శుక్రవారం పోలిస్ ,తహశీల్దార్ సిబ్బంది,గ్రామస్థులతో కలసి టి నరసాపురం ప్రధాన సెంటర్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం యువత సంక్రాంతి పండుగను సాంప్రదాయబద్ధంగా జరుపుకోవాలన్నారు ,మండలంలో ఎక్కడ కోడిపందాలు జూదం , మద్యం అక్రమ రవాణా జరిగినా వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు, యువత కోడిపందాల జూదాలూ జోలికి వెళ్ళకూడదని సూచించారు .సంప్రదాయ క్రీడలైన కబడ్డీ,వాలీబాల్, క్రికెట్ తదితర పోటీల్లో యువత పాల్గొనాలని సూచించారు. పండుగను కుటుంబ సభ్యులతో సంతోషానందలతో జరుపుకోవాలన్నారు. సెక్షన్ 163 బి ఎం ఎస్ ఎస్ కింద కోడిపందాలు కోసం సిద్ధం చేసిన మైదానాలును ట్రాక్టర్లు , జెసీబీలతో తొలగించారు . చట్ట విరుద్ధమైన కార్యకలాపాలు నిర్వహించే వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. వ్యవసాయ క్షేత్రాలు తోటలు ఇతర బహిరంగ ప్రదేశాలు కోడిపందాల నిర్వహణకు నిషిద్ధమన్నారు. మండలంలో ఎక్కడ కోడి పందేల కోసం బిరి లు ఉన్న యెడల తక్షణమే వాటిని తొలగించాలని తెలిపారు..

## కమనీయం.., ముక్కోటి పర్వదినం.

- వైష్ణవాలయాల్లో పోటెత్తిన భక్తులు.
- చింతలూరులోని ఉత్తర ముఖద్వార వేంకటేశ్వరస్వామి ఆలయంలో అలరించిన ఆధ్యాత్మిక కార్యక్రమాలు.





**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 10:** అశేష భక్త కోటి జనం అత్యంత భక్తి శ్రద్ధలతో శుక్రవారం ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని జరుపుకున్నారు. దీంతో అన్ని గ్రామాల్లోని వైష్ణవాలయాల్లో అంతటా ఆధ్యాత్మికత వెల్లివిరిసింది. ఉభయ గోదావరి జిల్లాల్లో ప్రఖ్యాతిగాంచిన ఆలమూరు మండలంలోని చింతలూరులో వేంచేసియున్న ఉత్తర ముఖద్వార శ్రీశ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఈసందర్భంగా పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులుఆలయంలోని దేవతామూర్తులను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ఆవరణలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహిళా భక్తబృందంచే ఏర్పాటు చేసిన గీతా పారాయణం, విష్ణు సహస్ర నామ పారాయణం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అలాగే మండలంలోని సంధిపూడి, గుమ్మిలేరు, నర్సిపూడి, జొన్నాడ గ్రామాల్లో నెలకొన్న శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాల్లో వేకువ జాము నుంచి భక్తులు పోటెత్తడంతో క్యూలైన్లు అన్ని కిక్కిరిసి పోయాయి. అలాగే ఆయా గ్రామాల్లో వైష్ణవాలయాల ప్రధాన అర్చకులందరూ దేవతామూర్తుల విగ్రహాలను పల్లకిలో ఉంచి ఊరేగింపు జరిపారు.

# జగ్గంపేట డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 10:** జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ డి.చెన్నారావు ఆధ్వర్యంలో శుక్రవారం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాలను పుర్స్కరించుకొని సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులుకు ముగ్గుల పోటీ, సంప్రదాయ వస్త్రాదరణ, సంప్రదాయ వంటకాల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విద్యార్థులకు సంక్రాంతి యొక్క విశిష్టతను మన తెలుగు సంప్రదాయాల గురించి తెలియజేసారు. కళాశాల కల్చరల్ కో-ఆర్డినేటర్ డి.సత్యలత తెలుగు సంప్రదాయాల గురించి, మన ఆచారవ్యవహారాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ సి.హెచ్.బాలరాజు, ఐక్యూ ఏ.సి కో-ఆర్డినేటర్ పివివి సత్యనారాయణ, అకడెమిక్ కో-ఆర్డినేటర్ పి.విశ్వశ్వర్, ఇతర అధ్యాపక, అధ్యపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలికిచెర్లలో ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు





**గోపాలపురం,పెన్ పవర్, జనవరి 10:**నియోజకవర్గం లోని నల్లజర్ల మండలం తెలికిచెర్ల గ్రామంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయ అభివృద్ధి కమిటీ , భక్తులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. ట్రాక్టర్ పై స్వామివారి ఉత్సవ విగ్రహాలను పురవీధుల్లో ఊరేగించారు. విచిత్ర వేషధారణలు, బాణాసంచ కాల్పులు , వివిధ నృత్యాల మధ్య ఘనంగా స్వామివారి ఊరేగింపు జరిగింది. ముక్కోటి ఏకాదశి పురస్కరించుకుని గ్రామంలోని ఆయా ప్రదేశాలలో ఉన్న అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. స్వామివారికి గంధ సింధూరం, తమలపాకులతో అభిషేకాలు పూజలు భక్తులు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బండి నాగరాజు (చిట్టిబాబు) మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆధ్యాత్మిక విషయాలపై దృష్టి సాధించాలన్నారు. సంక్రాంతి పండుగలు పురస్కరించుకొని యువత వ్యసనాల వైపు దృష్టిని మళ్లించకుండా సాంప్రదాయ బద్ధమైన కబడ్డీ,క్రికెట్ తదితర పోటీల్లో పాల్గొనాలని కోరారు. ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని ఆయా గ్రామాలలో భక్తులు భజన కార్యక్రమాలను నిర్వహించారు.

## తహసీల్దార్‌గా ఠాగూర్ బాధ్యతల స్వీకరణ





**కాజులూరు,పెన్‌పవర్,జనవరి10:**కాజులూరు మండల నూతన తహశీల్దార్‌గా జి.ఆర్.ఠాగూర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.ఇప్పటి వరకు తహశీల్దార్‌గా విధులు నిర్వహించిన తహశీల్దార్ శివకుమార్‌కు ప్రమోషన్ రావడంతో ఆయన బదిలీపై వెళ్లారు. దీంతో ఇప్పటివరకు కాకినాడ రెవెన్యూ కార్యాలయంలో ఏవోగా విధులు నిర్వహిస్తున్న ఠాగూర్‌ను కాజులూరు తహశీల్దార్‌గా రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేయడంతో ఆయన తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు.దీంతో డీటీ శ్రీనివాసరావు,ఆర్.ఐ వేగేశ్వరరావు, మండల వీర్వోలు,రెవెన్యూ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాలతో ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మీడియాతో మాట్లాడుతూ రెవెన్యూ సేవలు అందించేందుకు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండటం జరుగుతోందన్నారు.గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలని ఠాగూర్ పేర్కొన్నారు.ప్రజలందరికీ ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## వైభవంగా ముక్కోటి ఏకాదశి.



**కె గంగవరం పెన్ పవర్ జనవరి10:**కె గంగవరం మండలంలో అన్ని గ్రామాల్లోనూ ముక్కోటి ఏకాదశి అంగరంగ వైభవంగా నిర్వహించారు కె గంగవరం మండలం యండగండి గ్రామంలో రామాలయంలో ముక్కోటి ఏకాదశి ఘనంగా నిర్వహించారు కె గంగవరం మండలం కోట గ్రామంలో చెల్లివారి వీధి,శెట్టిబలిజ రామాలయం వద్ద ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులు తెల్లవారుజామునే లేచి గౌతమి గోదావరి నదిలో స్నానం చేసి రామాలయంలో తెల్లవారుజామునుంచే భజన కార్యక్రమాలు నిర్వహించారు శుక్రవారం తెల్లవారుజామున 5 గంటల నుండి మరుసటి రోజు తెల్లవారుజామున 5 గంటల వరకు భజన చేస్తామని భక్తులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అదేవిధంగా పామర్రు గ్రామంలో రామాలయం వద్ద వెంకటేశ్వరస్వామి ఆకారంలో ప్రతిబింబం పువ్వులతో వేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.కే గంగవరం లో శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయం లో ముక్కోటి ఏకాదశి వైభవంగా నిర్వహించారు.

## స్నేహితుని చంపిన వ్యక్తి అరెస్ట్.

**కె గంగవరం పెన్ పవర్ జనవరి 10:**కె గంగవరం మండలం కుళ్ళలో సంచలనం సృష్టించిన స్నేహితుడిని చంపిన మంచాల సూర్యచందద్రావును శుక్రవారం అరెస్ట్ చేసి రామచంద్రపురం కోర్టుకు పంపించినట్లు మండపేట సీఐ పీ దొరరాజు వెల్లడించారు.వివాహేతర సంబంధాలు కారణంగానే సూర్యచంద్రరావు తను స్నేహితుడు సువర్ణ రత్నాన్ని హత్య చేసినట్లు దర్యాప్తులో తేలిందన్నారు దానిపై శుక్రవారం కుళ్ళ ఏటి గట్టుమీద సూర్యచంద్రరావుని అరెస్ట్ చేసి రామచంద్రపురం కోర్టుకి పంపించినట్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ దొరరాజు వెల్లడించారు పామర్రు ఎస్సై షేక్ జానీ బాషా సిబ్బంది కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు

## జగన్మోహిని కేశవస్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్న జగన్మోహిని కేశవ స్వామి ని ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న భక్తులు







**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 10:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వేంచేసియున్న అతి పురాతనమైన దేవాలయం శ్రీ జగన్మోహిని కేశవస్వామి గోపాలస్వామి ఆలయం లో శుక్ర వారం వైకుంఠ ఏకాదశి

సందర్భంగా ఆలయ అర్చకులు వాడపల్లి శేషాచార్యులుస్వామి వారికి సహస్రనామార్చన, పంచామృతములతో అభిషేకం, తులసిపూజ కార్యక్రమములు అత్యంత వైభవంగా నిర్వహించారు.అనంతరం వైకుంఠ (ఉత్తర) ద్వారం ద్వారా శ్రీ స్వామి వారిని భక్తులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించుచున్నారు.

నిజాంపేట కు చెందిన ఎన్. లక్ష్మీనారాయణ పద్మజ దంపతులు జగన్మోహిని కేశవ గోపాల స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయంలో నిర్వహించే అన్నదాన పథకానికి 10,001రూ విరాళంగా అందజేయగా ఆలయ వేద పండితులు అవధాని వేద ఆశీర్వచనం అందించగా ఆలయ కార్య నిర్వాహన అధికారి బి. వెంకటరమణమూర్తి స్వామి వారి చిత్రపటం చరిత్ర కలిగిన పుస్తకం శేష వస్త్రంతో సత్కరించారు.

## పుట్టింటికి వెళ్లిన శ్రీ కాయితులమ్మ అమ్మవారు





**రావులపాలెం, పెన్ పవర్, జనవరి10:**రావులపాలెం మండలం వెదిరేశ్వరం గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ కాయితులమ్మ అమ్మవారి నీ శుక్రవారం గ్రామ ప్రజలు పుట్టింటికి తీసుకుని వెళ్లినారు. ప్రతి సంవత్సరంలో హేమంత ఋతువు, పుష్యమాసంలో అమ్మవారిని పుట్టింటికి తీసుకెళ్ళే సాంప్రదాయం అనాదిగా వస్తున్నది,చెరువు గట్టుపై ఉన్న అమ్మవారి ప్రధాన ఆలయంలో అమ్మవారికి సాంప్రదాయంగా వస్తున్న పద్ధతులలో పట్టు వస్త్రాలుతో విశేషంగా అలంకరణ చేసి, అమ్మవారికి పొంగలి,చలివిడి తో నైవేద్యాలు సమర్పించి, అమ్మవారికి కుంకుమఅర్చనలు, విశేషమైన పూజలు నిర్వహించినారు. అనంతరం ఆసాధులు అమ్మవారి ప్రతిరూపాలను శిరస్సును ధరించి భాజా భజంత్రీలుతో, బాణసంచా కాల్పులతో గ్రామాల్లో నాలుగు వీధులు ఊరేగించి పుట్టింటికి తీసుకుని వెళ్లినారు. ఈరోజు నుండి అమ్మవారు గ్రామంలోని ప్రజలు నుండి పూజలు అందుకుంటూ రాబోయే తెలుగు నూతన సంవత్సరాది ఉగాది వరకు గ్రామ భక్తుల చే ఆతిథ్యం పొందుతూ ఉంటుంది. ఈ సందర్భంగా గ్రామంలోని పుట్టింటి ఆడపడుచులు చీర రవిక అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చుకుంటారు .అనంతరం ఉగాది రోజున అత్యంత వైభవంగా అమ్మవారి జాతర మహోత్సవాలు గ్రామ ప్రజలు నిర్వహిస్తారు.అటుపిమ్మట అమ్మవారిని ప్రధాన ఆలయానికి గ్రామస్తులందరూ ఉరేగింపుగా తీసుకుని వెళ్లి ప్రధాన ఆలయంలో అప్పచెప్పే కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహిస్తారు.



## భక్తిశ్రద్ధలతో భగవద్గీత పారాయణం



**పెద్దాపురం, పెన్ పవర్, జనవరి 10:** భగవద్గీత సర్వమానవాళికి అనుసరణీయమని సనాతన ధర్మ గీతా ప్రచారకులు, భగవద్గీత ప్రచార సేవా సమితి అధ్యక్షులు మల్లిఖార్జునస్వామి అన్నారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్దాపురం పట్టణ పరిధిలోని సత్తిరెడ్డిపేటలో గల భగవద్గీత నిలయంలో శనివారం భగవద్గీత 18 అధ్యాయాలు పారాయణం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లిఖార్జునస్వామి భక్తుల ఉద్దేశించి ప్రసంగిస్తూ శ్రీమద్భగవద్గీత నిస్వార్థ కర్మ యోగం, జ్ఞానం, భక్తి, కర్మలను ప్రబోధించే ప్రపంచంలోని అత్యంత ప్రసిద్ధ గ్రంథమని, గీతను నిత్యం చదువుతూ పారాయణ చేయడం వల్ల మానసిక ప్రశాంతత, భగవంతుని పట్ల భక్తి ప్రపత్తులు కలుగుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భగవద్గీత ప్రచార సేవా సమితి గౌరవ అధ్యక్షుడు గోలి వెంకట రామచంద్ర చౌదరి, కార్యదర్శి సత్యకుమార్, దువ్వా సతీష్, ఉండవల్లి సూరిబాబు, అంబిక శ్రీదేవి, హర్షిత, వేద గీతామృత, కన్వీనర్ కృష్ణదేవ మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

## భారత సైనికులకు వసతి, భోజనం ఏర్పాట్లు చేసి దేశభక్తి చాటుకున్న నాగేంద్ర చౌదరి



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 10:** భారత దేశ సైనికులు బెంగళూరు నుండి విశాఖపట్నం మిలటరీ యుద్ధ ట్యాంకులు, మిలట్రీ ట్రక్కులతో ప్రయాణిస్తున్న వారికి గురువారం రాత్రి జగ్గంపేటలో మోహన్ కృష్ణ రెసిడెన్సీ వద్ద భారతీయ ధర్మ పరిషత్ జిల్లా అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి జాతీయ జెండాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మోహన్ కృష్ణ రెసిడెన్సిలో మిలటరీ సైనికులు అందరికీ బస ఏర్పాటు చేసి చక్కని ఆతిథ్యం ఇచ్చారు. ఈ సందర్భంగా సైనికులు మాట్లాడుతూ మాకు ఇంతటి ఆతిథ్యం అందించిన నాగేంద్ర చౌదరికి కృతజ్ఞతలు తెలియజేశారు. నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. కాలినడకన వెళ్లే భవాని భక్తులకు, అయ్యప్ప భక్తులకు రాత్రులు పడుకునేందుకు వచ్చే వారికి వసతి ఏర్పాటు చేయడమే కాకుండా చక్కని ఆతిథ్యం ఇస్తున్నామన్నారు. అలాగే దివ్యాంగులకు, వృద్ధులకు మా హెూటల్ వద్ద ఉచిత భోజనం అందిస్తున్నామన్నారు. జగ్గంపేట పరిసర ప్రాంతాల్లో ఎవరైనా అనాథలు చనిపోతే వారి దహన సంస్కారాలను నిర్వహిస్తున్నామన్నారు. అదేవిధంగా జగ్గంపేట మీదగా వెళ్లే భారత దేశ భద్రతా సిబ్బందికి ఉచిత వసతి ఆతిథ్యం ఏర్పాటు చేస్తున్నామన్నారు. దైవభక్తితో పాటు దేశభక్తిని కూడా ఈ విధంగా చాటుకుంటున్నామని జై జవాన్, జై కిసాన్, జై హింద్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ ధర్మ పరిషత్ సభ్యులు పాల్గొన్నారు.

## కోడిపందాలు వద్దు ... క్రీడలే ముద్దు...

-ఎమ్మెల్యే వెంకటరాజు



**గోపాలపురం, పెన్ పవర్, జనవరి 10:**సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని యువత వ్యసనాలకు గురికాకుండా సాంప్రదాయ బద్ధమైన క్రీడలపై దృష్టి సాధించాలని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, మధురంగా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మధు కృష్ణ యువతకు పిలుపునిచ్చారు. మండలంలోని వేళ్ళ చింతలగూడెం గ్రామ శివారులో సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని క్రికెట్ పోటీలు ఏర్పాటు చేశారు. శుక్రవారం క్రికెట్ పోటీలు హోర హోరిగా జరిగాయి. నియోజకవర్గంలోని గోపాలపురం,దేవరపల్లి, నల్లజర్ల,ద్వారక తిరుమల మండలాలకు చెందిన నాయకులు జట్టులుగా ఏర్పడి క్రికెట్ ఆడారు. ఆ క్రీడ మైదానం వద్దకు దేవరపల్లి సిఐ నాగేశ్వర్ నాయక్ తన సిబ్బందితో వెళ్లారు. అక్కడ కోడిపందాలకు వ్యతిరేకంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.ఆ ఫ్లెక్సీలను నువ్వు ఉద్దేశించి ఎమ్మెల్యే వెంకటరాజు మాట్లాడారు. సంక్రాంతి పండుగ రోజుల్లో యువత క్రికెట్,కబడ్డీ,వాలీబాల్ తదితరాటలపై దృష్టి సాధించాలని అన్నారు. సిఐ నాయక్ మాట్లాడుతూ కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నూతన సంవత్సరం సంక్రాంతి పండుగ ను పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ తమ కుటుంబీకులతో ఆనందంగా గడిపి తెలుగువారి కీర్తి ప్రతిష్టలను ఇనుమడింప చేయాలని అన్నారు. అనంతరం క్రికెట్ పోటీలను తిలకించారు. నాయకుల క్రికెట్ పోటీ అనంతరం నియోజకవర్గ పత్రిక, ఎలక్ట్రానిక్ మీడియా పోలీసు సోదరుల మధ్య క్రికెట్ ఆట జరిగింది. ఈ పోటీలో పోలీసు సోదరులు విజయం సాధించడం పట్ల పలువురు అభినందనం తెలిపారు. ప్రతి ఏటా వేళ్ళ చింతలగూడెంలో పోలీస్ వర్సెస్ మీడియా సోదరుల మధ్య క్రికెట్ పోటీలు జరగడం ఆనవాయితీ.

## సాహితి స్కూల్లో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 10:** జగ్గంపేటలోని సాహితి పబ్లిక్ స్కూల్ లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ముగ్గులతో అలంకరించారు. చిన్నారులు సాంప్రదాయ వస్త్రధారణతో ఆటపాటలు, నృత్యాలతో అలరించారు. భోగిమంటలు వేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ దాట్ల కృష్ణ వర్మ మాట్లాడుతూ సంక్రాంతి యొక్క విశిష్టత విద్యార్థులకు తెలియజేశారు. సంక్రాంతి అంటే జూదాలు, కోడిపందాలు, మద్యం కాదని పండుగ అంటే కుటుంబ సభ్యులతో భోగి మంటలు వేసుకుని, గంగిరెద్దులు, హరిదాసు కీర్తనలు ఆటపాటలతో సందడిగా చేసుకోవాలన్నారు. పండుగ సాంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నరిసే ఆధ్వర్యంలో ముక్కోటి



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్,జనవరి 10:**ముక్కోటి ఏకాదశి మహా పర్వదినం సందర్భంగా సీతారాంపేటలోని శ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్ ఆలయంలో శుక్రవారం భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుంచి బారులు తీరి దర్శనాలు చేసుకున్నారు. ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్, భారతీయ జనతా పార్టీ నర్సాపురం పార్లమెంటరీ నియోజకవర్గ మీడియా కన్వీనర్, ఉంగుటూరు మండలం ఇండస్ట్రీస్ అసోసియేషన్ సెక్రటరీ నరిసే సోమేశ్వరరావు ఆధ్వర్యంలో ఆలయంలో సప్త ద్వారాల నుంచి ప్రవేశించి ఉత్తర వైకుంఠ ముఖ ద్వార దర్శనం చేసుకునేలా ప్రత్యేకంగా చేసిన ఏర్పాట్లు భక్తులను పరవశింప చేశాయి. ముక్కోటి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున దర్శనాలు చేసుకున్నారు. ఆలయ అర్చకులు ప్రభల శ్రీకృష్ణమూర్తి, ఈమని సత్యనారాయణ శర్మలు పూజలు నిర్వహించారు. బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి ఈతకోట తాతాజీ, జనసేన నాయకులు బొలిశెట్టి రాజేష్, తోట రాజా, అడపా ప్రసాద్, ఎగ్గిన నాగబాబు, పాలూరి వెంకటేశ్వరరావు, బిజెపి నాయకులు అయినం బాలకృష్ణ తదితర ప్రముఖులు ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఆలపాటి వెంకటేశ్వరరావు, అమర శ్రీనివాసరావు, పిల్లా సత్యనారాయణ, కోట్నీ సూరిబాబు, సూరపురెడ్డి శ్రీనివాసరావు, పులి రామారావు, తదితరులు సేవలందించారు.

## రాష్ట్ర ఖో ఖో జట్టుకు కరపవిద్యార్థిని పావని ఎంపిక.




**కరప, పెన్ పవర్, జనవరి 10**: స్థానిక నక్కా సూర్యనారాయణమూర్తి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో 8వ తరగతి చదువుతున్న భోగిరెడ్డి పావని శ్రీమణిచంద్రిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖో ఖో అండర్-14 బాలికలజట్టుకు ఎంపికైంది.మహారాష్ట్రలోని కొల్హాపూర్లో ఈనెల 10 నుంచి 13వ తేదీవరకు జరిగే 68వ నేషనల్ స్కూల్ గేమ్స్ (2024-25) క్రీడాపోటీలలో పాల్గొనేందుకు శుక్రవారం బయలుదేరి వెళ్లినట్టు హెచ్ఎం ఎం.శ్రీనివాసరావు తెలిపారు. రాష్ట్రం తరపున ఆడే 12 మంది క్రీడాకారులలో స్థానం సంపాదించిన పావని కరప హైస్కూలును జాతీయస్థాయిలో నిలిపినందుకు ఆయన అభినందించారు. రాష్ట్ర ఖోఖో బాలికలజట్టుకు ఎంపికైన పావని, తర్ఫీదునిచ్చిన పీడీలు కె.శ్రీనివాసరావు, బి.చంద్రశేఖర్లను గ్రామసర్పంచ్ సాదే ఆశాజ్యోతి, ఎంఈఓలు కె. బుల్లికృష్ణవేణి, పి.సత్యనారాయణ, ఎస్ఎంసీ చైర్మన్ దేవు దుర్గారావు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

## కోడి పందాలు జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

26 మందిపై బైండోవర్ కేసులు నమోదు



**గంగవరం, పెన్ పవర్ ,జనవరి 10:**సంక్రాంతి పండగల నేపథ్యంలో మండలంలో ఎక్కడైనా కోడిపందాలు జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని గంగవరం ఎస్సై బి వెంకటేష్ అన్నారు. మండలంలో గతంలో కోడిపందాలు నిర్వహణ, కత్తులు కట్టడం తదితర కార్యకలాపాలకు పాల్పడిన 26 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. గ్రామాల్లో కోడిపందాలు జూదాలు నిర్వహించినట్లయితే వెంటనే సమాచారం అందించాలని ఆయన కోరారు.

## రావులపాలెం బస్ డిపో పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ

ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,జనసేన ఇంచార్జ్ శ్రీనివాసు



**రావులపాలెం పెన్ పవర్ జనవరి 10:**రావులపాలెం బస్ డిపోలో పారిశుధ్య కార్మికులకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జనసేన ఇన్చార్జ్ శ్రీనివాస్ చీరలు పంపిణీ చేశారు.సంక్రాంతి పండుగ వస్తున్న తరుణంలో శుక్రవారం ఆర్టీసీ డిపోలో పనిచేసిన కార్మికులకు మైగాపుల గురవయ్య నాయుడు సమకూర్చిన చీరలను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గుత్తుల రాంబాబు, చిలువూరి సతీష్ రాజు, జక్కంపూడి వెంకటస్వామి,కె వి సత్యనారాయణ రెడ్డీ (చిన్న కె వి ),పెచ్చేటి చిన్నారావు,అంబటి కిషోర్ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటి నుండి కాటన్ ట్రోఫీ సంక్రాంతి సంబరాలు ప్రారంభం





**కోనసీమ అందాలు సంస్కృతి సంప్రదాయాలు నడుమ కాటన్ ట్రోఫీ సంబరాలు**

**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 10**: మండల కేంద్రమైన ఆత్రేయపురంలోసర్ ఆర్థర్ కాటన్ ట్రోపి సంక్రాంతి సంబరాలు 11 నుంచి 13 వరకు జరుగును పడవ, ఈత, పతంగులు, ముగ్గుల పోటీలకు సర్వం సిద్ధమైంది ప్రభుత్వ అధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కలెక్టర్ మహేష్ కుమార్, ఆర్డీవో శ్రీకర్ జిల్లా ఎస్పీ కృష్ణారావు తాసిల్దార్ టి.రాజేశ్వరరావు ఎంపీడీవో వెంకట్రామన్ మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు ఆధ్వర్యంలో జరగనున్న ఈ పోటీలలో 15 జట్లు క్రీడాకారులు పాల్గొన్నారు, కోనసీమ జిల్లా నుండి నాలుగు చెందిన జట్లు తలపడనున్నాయి జాతీయ అంతర్జాతీయ క్రీడాకారుల రాక అంతర్జాతీయ జాతీయ స్థాయిలో సత్తా సాటుతున్న విజయవాడ చెందిన టెన్సింగ్ నార్కె అవార్డు గ్రహీత. ఐదు బందాలు ఈదిన తులసి చైతన్య జంగారెడ్డిగూడేనికి చెందిన పారా స్విమ్మర్స్ రవి కార్తిక్ తో పాటు రాజేష్, చైతన్య భగవతి, కె. విష్ణు వంటి ప్రముఖ క్రీడాకారులు పోటీల్లో పాల్గొను న్నారు. ఇప్పటికే కొంతమంది చేరుకున్నారు దివ్యాంగులు సైతం ఒలింపిన్ ఈవెంట్కు సంబందించి పది మంచి. దివ్యాంగ క్రీడాకారులు కూడా పాల్గొంటారు. ఏపీ కెనాంగ్ అండ్ కయాకింగ్ అసోషి యేషన్ సహకారంతో ఇవి జరగను న్నాయి. ప్రతినిధులు చైర్మన్ ప్రదీప్ నాయుడు, బలరామ్ నాయుడు, శివా రెడ్డి పర్యవేక్షిస్తారు. పర్యాటక ఇరిగే షన్, మత్స్య, రెవెన్యూ, పంచాయతీ రాజ్ శాఖలు ఏర్పాట్లలో నిమగ్నమ య్యాయి. క్రీడాకారులకు స్థానిక కళాశాల, టీటీడీ కళ్యాణ మండపంలో వసతి కల్పిం చారు. పడవ పోటీల సాధనలో అంతర్జాతీయ క్రీడాకారిణి నాగిడి గాయత్రి తదితరులు వెంబడి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా కొన్ని వాహనాలను పులిదిండి, ఉచ్చిలి లొల్ల వాడపల్లి మీదుగా మళ్లించనున్నారు. ఆత్రేయపురం లాకులు తాడిపూడి వంతెన పరిసరాలను సుందరంగా తీర్చిదిద్దారు.శుక్రవారం సాయంత్రం ఆర్డీవో శ్రీకర్ ఎమ్మార్వో ఎండిఓ ప్రాంతాలను పరిశీలించారు.

# రావులపాలెం బస్ డిపోలో నూతన బస్సులను ప్రారంభించిన :ఎమ్మెల్యే బండారు,జనసేన ఇంచార్జ్ శ్రీనివాస్.

**రావులపాలెం పెన్ పవర్ జనవరి 10:** ప్రయాణికులు రద్దీ పెరుగుతున్న కొద్దీ బస్సులు సామర్థత సరిపోకపోవడంతో సంక్రాంతి దృష్టిలో ఉంచుకొని రావులపాలెం నుండి హైదరాబాద్ నేరుగా ప్రయాణికులు ప్రయాణించేందుకు శుక్రవారం

రావులపాలెం ఆర్టిసి బస్ డిపో నుండి నూతనంగా,రెండు బస్సులను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ లు సంప్రదాయ బద్ధంగా కొబ్బరికాయ కొట్టి, పచ్చజెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి టిడిపి జనసేన కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు



# పోలీసు వెల్ఫేర్ డే, పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి చర్యలు





**విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్**

**విజయనగరం క్రైమ్ బ్యూరో,పెన్ పవర్, జనవరీ 10 :**సిబ్బంది సమస్యల పరిష్కారంకు ప్రత్యేకంగా పోలీసు వెల్ఫేర్ డే" నిర్వహించి పోలీసు సిబ్బం ది సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,సిబ్బంది నుండి విజ్ఞాపనలు స్వీకరించి, పరిష్కారానికి చర్యలు చేపడతానన్న జిల్లా ఎస్పీ,విజయనగరం జిల్లా పోలీసుశాఖలో వివిధ హెరీదాల్లో పని చేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది సమస్యల పరి ష్కారానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ జనవరి 10 న జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు వెల్ఫేర్

డే నిర్వహించి, సిబ్బంది నుండి విజ్ఞాపనలు స్వీకరించి, పరిష్కారానికి చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఐ.పి.ఎస్ మాట్లాడుతూ - పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాన ని, పోలీసు సంక్షేమానికి ప్రాధాన్యత కల్పిస్తాన న్నారు. "పోలీసు వెల్ఫేర్ డే" నిర్వహించుటలో

భాగంగా పోలీసు సిబ్బంది ఒక్కొక్కరిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జిల్లా పోలీసు కార్యాల యంలోని తన చాంబరులోకి పిలిచి, వారి వ్యక్తి గత, వృత్తిపరమైన, శాఖాపరమైన సమస్యలను తెలుసుకొని, వారి నుండి విజ్ఞాపనలు స్వీకరిం చారు. సిబ్బంది విజ్ఞాపనలు పరిశీలించిన జిల్లా ఎస్పీ, వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పం దించారు. పోలీసు సిబ్బంది తెలిపిన వ్యక్తిగత, శాఖాపరమైన సమస్యలను జిల్లా ఎస్పీ స్వయం గా పుస్తకంలో నోట్ చేసుకొని, వాటి పూర్వాప రాలు,పరిశీలించి, పరిష్కరించేందుకు త్వరితగ తిన చర్యలు చేపడతానని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

# సజావుగా కొనసాగుతున్న పోలీసు కానిస్టేబులు

## ఉద్యోగాల నియామక ప్రక్రియ

## విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

**విజయనగరం క్రైమ్ బ్యూరో,పెన్ పవర్, జనవరి 10 :**

స్టైఫెండరీ పోలీసు కానిస్టేబులు ఉద్యోగ నియా మకాలకు ప్రాధమిక రాత పరీక్షలో అర్హత సాధిం చిన అభ్యర్థులకు పి.ఎం.టి. మరియు పి.ఈ.టి. పరీక్షల ప్రక్రియ కొనసాగుతున్నట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జనవరి 10న తెలిపారు.జనవరి 10న నిర్వహించిన 9వ రోజు పి.ఎం.టి. మరియ పి.ఈ.టి. పరీక్షలకు 600 మంది పురుష అభ్య ర్థులు,హాజరుకావాల్సి ఉండగా, 408 అభ్యర్థు లు మాత్రమే పి.ఎం.టి.పి.ఈ.టి. పరీక్షలకు హాజ రయ్యారన్నారు. నియామకాల ప్రక్రియ వేకువ జామున 5గంటల నుండే ప్రారంభం కావడం, ప్ర ణాళికాబద్ధంగా వ్యవహరించడంతో, పి.ఎం.టి. మరియు పి.ఈ.టి. పరీక్షలు సకాలంలో పూర్త య్యాయన్నారు. పోలీసు నియామకాల ప్రక్రియ ను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వ రరావు స్వయంగా పర్యవేక్షించారు.అభ్యర్థులకు ముందుగా హాల్ టికెట్స్ పరిశీలించి, పోలీసు పరేడ్ గ్రౌండులోకి అనుమతించారు. అనంతరం, అభ్యర్థుల విద్యార్హతలు, రిజర్వేషన్లు, వయస్సు నిర్ధారించే ధృవపత్రాలను పరిశీలించి, అన్ని సర్టిఫికేట్స్ సక్రమంగా ఉన్న అభ్యర్థులకు మాత్రమే బయోమెట్రిక్ తీసుకొని, పి.ఎం.టి. పరీక్ష లకు అనుమతించామన్నారు. ఆధునిక సాంకే తిక నైపుణ్యం కలిగిన డిజిటల్ ఇక్విప్ మెంట్స్ వినియోగించి, అభ్యర్థుల ఎత్తు,ఛాతీ కొలత లను నిర్ధారించి, అర్హత సాధించిన అభ్యర్థులకు పి.ఈ.టి. పరీక్షలను అనుమతించామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.ఈ నియామక ప్రక్రియలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎఆర్ అదనపు ఎస్పీ జి. నాగేశ్వరరావు, డిఎస్పీలు ఎం.వీరకుమార్, యూనివర్స్, ఎస్.బాపూజీ, టి.ఎన్.శ్రీనివాసరావు, కే.థామస్ రెడ్డి, ఎఓ పి.శ్రీనివాసరావు,



పలువురు సిఐలు, రిజర్వు ఇన్స్పెక్టర్స్, ఎస్సైలు, ఆర్.ఎస్.ఐ.లు పిఈటీలు మరియు ఇతర పోలీసు అధికారులు, పోలీసు కార్యాలయ ఉద్యోగులు పాల్గొని, ఎంపిక ప్రక్రి య సజావుగా జరిగే విధంగా విధులు నిర్వహిం చారు.

# ఆ పది మందికి మంత్రులకు డేంజర్ బెల్స్



**విజయవాడ, జనవరి 10, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అర్నెల్లలోనే కొందరు మంత్రులతో ప్రభుత్వానికి తలనొప్పులు తప్పడం లేదు. పోలవరం, అమరావతి నిర్మాణానికి నిధుల వంటి విషయాల్లో ప్రభుత్వం సాధించిన విజయాల కంటే కొందరు మంత్రుల వ్యవహారాలకే జనంలో ఎక్కువ పబ్లిసిటీ లభించింది. ముఖ్యమంత్ర పదేపదే చెబుతున్నా వాటిని పట్టించుకోకుండా సాగిస్తున్న వ్యవహారాలతో చికాకులు తప్పడం లేదు.ఏపీలో టీడీపీ అధికారంలోకి రావడం అంత సులువుగా ఏమి జరగలేదు. ఐదేళ్లు ప్రతి పక్షంలో సవాళ్లు, అవమానాలు, కష్టాలని అధిగమించి అధికారంలోకి వచ్చారు. టీడీపీ అధ్యక్షుడు 53 రోజుల పాటు జైలు జీవితాన్ని కూడా అనుభవించాల్సి వచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీ నేతలు, ప్రజా ప్రతినిధులు ఆర్నెల్ల లోనే ఈ విషయాలు మర్చిపోయినట్టు వ్యవహరిస్తున్నారు.అవినీతి వ్యవహారాలకు దూరంగా ఉండాలని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని ముఖ్య మంత్రి పదేపదే చెబుతున్నా కొందరి తీరు మాత్రం మారడం లేదు. ఆర్నెల్లలోనే దాదాపు పది మందికి పైగా మంత్రుల పని తీరుపై తీవ్ర ఆరోపణలు రావడం చర్చనీయాంశంగా మారింది. అదే సమయంలో వారి పేర్లపైనే ఎందుకు చర్చ జరుగుతోందనే వాదన కూడా లేకపోలేదు. ఇప్పటి వరకు ఆరోపణలు వచ్చిన వారంతా ఎస్సీ, బీసీ సామాజిక వర్గాలకు చెందిన వారే కావడం మరో రకమైన చర్చకు కారణం అవుతోంది.ఏపీ మంత్రుల్లో అందరి కంటే ముందు రవాణా మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి అందరికంటే ముందు వార్తల్లో నిలిచారు. మంత్రి భార్య ఎస్కార్ట్‌గా రాలేదని పోలీస్ అధికారిని దుర్భాషలాడటం చర్చనీయాంశం అయ్యింది. ఆ తర్వాత అదే బాటలో ఇతర మంత్రులు నడిచారు.ప్రస్తుతం ఉన్న మంత్రుల్లో చాలామంది తొలిసారి మంత్రి పదవుల్ని దక్కించుకున్న వారే ఉన్నారు. సీనియర్లను కాదని జూనియర్లకు మంత్రి పదవులు ఇస్తే వారంతా సొంత వ్యవహారాల్లో తలమునకలయ్యారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో మంత్రులంతా అదే ఫాలో అవుతున్నారు. ఏదొక వివాదాన్ని తలకు ఎత్తుకుంటున్నారు.రామ్ ప్రసాద్ రెడ్డి తర్వాత వాసం శెట్టి సుభాష్ వ్యవహార శైలిపై టీడీపీ అధినేత చేసిన కామెంట్లు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. సీనియర్లను కాదని టీడీపీల వాసంశెట్టి సుభాష్‌కు అవకాశం కల్పించడంతో సొంత పార్టీ నేతలు ఆయనకు వ్యతిరేకంగా మారారు. ఆ తర్వాత మంత్రి పార్థ సారధి, హోంమంత్రి అనిత, రెవిన్యూ మంత్రి ఆనగాని సత్యప్రసాద్, సివిల్ సప్లైస్ మంత్రి నాదెండ్ల, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఇలా ఒకరి తర్వాత ఒకరు కూటమి పార్టీల్లో నేతలు వార్తల్లో నిలిచారు.అయా శాఖల్లో అవినీతి వ్యవహారాలపై పత్రికల్లో ప్రముఖంగా కథనాలు రావడమో, మంత్రులు సంబంధం లేని వ్యవహారాల్లో తల దూర్చి బొప్పి కట్టించుకోడమో జరిగాయి. కొన్ని శాఖల్లో మంత్రులు శృతి మించి సంపాదనపై పడ్డారనే ప్రచారం జరగడంతో ప్రభుత్వానికి ఆర్నెల్లలోనే బోలెడు అప్రతిష్టను మూటగట్టేలా చేసింది. పోస్టింగులు, ప్రమోషన్లలో కొందరు మంత్రులు గల్లాలు తెరవడం, ఆ విషయాలు బయటకు పొక్కడం ప్రభుత్వాన్ని ఇరకాటంలో పడేలా చేసింది.అయితే మంత్రుల అవినీతి వ్యవహారాల్లో కొందరి పేర్లే ప్రముఖంగా బయట ప్రచారం జరగడం కూడా వ్యూహాత్మకమేనని భావన కూటమి పార్టీ నేతల్లో ఉంది. అయా పార్టీల్లో అంతర్గతంగా ఉన్న పరిస్థితులతో పాటు సమయం దాటిపోతే మళ్లీ అవకాశం వస్తుందో రాదోననే ఆందోళనతోనే మంత్రులు రెచ్చిపోతున్నారనే వాదన ఉంది.ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిలో తాము చేసిన పొరపాట్లు, తప్పుల్ని కవర్ చేయడానికి కులం, సామాజిక కార్డులను తెరపైకి తీసుకురావడం కూడా అయా పార్టీలకు కొత్త చిక్కులకు కారణమవుతోంది. తాము మాత్రమే తప్పు చేస్తున్నామా, మిగతా వారు శుద్ధపూసలా తరహా చర్చలతో ప్రధానంగా టీడీపీ ఇరకాటంలో పడుతోంది. కీలక శాఖలు, బాధ్యతలన్నీ కొందరి చేతుల్లో ఉంటే నిధులు లేని, ప్రాధాన్యత శాఖలపై ప్రచారం ఏమిటని వాదిస్తున్నారు. దీంతో అటు ప్రభుత్వ ప్రతిష్టపై ప్రభావంతో పాటు కూటమి పార్టీల తీరుపై ప్రజల్లో చర్చ జరుగుతుందనే ఆందోళన వ్యక్తం అవుతోంది.

## ఏపీ ఫుట్ బాల్ టోర్నమెంట్-2024-25 ఏపీ ఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో

# "కడప కెప్టెన్ పవన్ కుమార్ " టీం గెలుపు

**కడప, జనవరి, 10 .( పెన్ పవర్ డెస్క్ )** ఏపీ ఫుట్బాల్ టోర్నమెంట్ 2024 -25 సంవత్సరానికి గాను ఏపీ ఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో అనంతపురం ఆర్ డి టి గ్రౌండ్లో రెండు రోజులు ఫుట్బాల్ పోటీలు కడప అనంతపురం నెల్లూరు చిత్తూరు కర్నూలు మొదలైన ఇంటర్ ఫుట్బాల్ టోర్నమెంట్ జరగగా అందులో కడప పవన్ కుమార్ కెప్టెన్ సారథ్యంలో ప్రథమ బహుమతి సాధించినట్లు టీమ్ మేనేజర్ మురళి ఆనందం వ్యక్తం చేశారు.




# పార్టీలో నేతలు చెరో దారి



**కాకినాడ, జనవరి 10, పెన్ పవర్:** తూర్పుగోదావరి జిల్లాలోని కొవ్వూరు నియోజకవర్గం టీడీపీకి కంచుకోటగా పేరు పడింది. పార్టీ పుట్టినప్పటి నుంచి 1999, 2019 మినహా ప్రతి ఎన్నికలోనూ టిడిపినే ఇక్కడ గెలిచింది. పార్టీ కష్టాల్లో ఉన్న 2004,2009లో సైతం కొవ్వూరులో తెలుగుదేశం అభ్యర్థులే గెలిచారు. అలాంటి చరిత్ర ఉన్న కొవ్వూరులో టీడీపీని చేజేతులా పార్టీ అధిష్టానమే నాశనం చేసుకుంటుందన్న విమర్శలు వెలువెత్తుతున్నాయి. కారణం అక్కడ పార్టీలో పెరిగిపోయిన వర్గ పోరు.. కుమ్ములాటలు.కొవ్వూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎవరైనా అక్కడ శాసనం మాత్రం దొమ్మేరు దివాణందే. దొమ్మేరు జమీందార్లుగా పేరున్న పెండ్యాల వెంకట కృష్ణారావు (కృష్ణబాబు), ఆయన సోదరుడు అచ్చిబాబు చెప్పిన మాటే వేదంగా అక్కడ చెల్లుబాటు అయ్యేది. కృష్ణ బాబు ఐదుసార్లు కొవ్వూరు నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. 2009లో నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా కొవ్వూరు ఎస్సీలకు రిజర్వ్ అయ్యింది. అప్పటి నుంచి టీవీ రామారావు, ఖా జవహర్, తానేటి వనిత (వైసీపీ), ముప్పిడి వెంకటేశ్వర రావు కొవ్వూరు నుంచి గెలిచారు. వీరి గెలుపు వెనుక ఉన్నది పెండ్యాల కుటుంబమే అన్నది బహిరంగ రహస్యం. దాదాపు 23 ఏళ్ళు ఓటం గా పని చేసిన చరిత్ర ఉన్న కృష్ణ బాబు అనూహ్యంగా 2012లో వైసీపీలో చేరారు. దీంతో కంగారుపడిన టిడిపి శ్రేణులకు ఆయన సోదరుడు అచ్చిబాబు అండగా నిలబడ్డారు. ఆ తర్వాత ఎన్నికల్లో ఖా జవహర్ టీడీపీ నుంచి గెలిచి మంత్రి అయ్యారు. 2019లో జగన్ హవాలో తానేటి వనిత కొవ్వూరులో గెలిచి హోం మంత్రి అయ్యారు. ఆ గెలుపు వెనక ఉన్నది కృష్ణ బాబు అల్లుడు రాజీవ్ కృష్ణ అని ఆయన వర్గం ప్రచారం చేసుకుంది. ఆ టైంలో వైసిపిలో రాజీవ్ కృష్ణ ఒక వెలుగు వెలిగారు. అయితే 2024లో సీన్ మారింది. కూటమి ప్రభంజనంలో టిడిపి అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు ఇక్కడ నుంచి గెలిచారు. ఆ గెలుపునకు అచ్చిబాబు మద్దతు తోడ్పడింది. ఈ తరుణంలో కృష్ణబాబు మృతి చెందడం, ఆయన అల్లుడు రాజీవ్ కృష్ణ టిడిపి గూటికి చేరడం జరిగిపోయాయి. అయితే ఈ చేరిక తనకు తెలియకుండానే జరిగిందని స్థానిక ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తనను కలిసిన కార్యకర్తలతో చెప్పినట్టు తెలుస్తోంది. అటు అచ్చిబాబు కూడా అధిష్టానం వైఖరితో అలకబూనారు. 2019-24 మధ్యకాలంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఇబ్బందులు పడుతున్నప్పుడు వారికి అండగా నిలబడింది స్థానిక తెలుగుదేశం నాయకులు. అయితే తమకు తెలియకుండా రాజీవ్ కృష్ణను అధిష్టానం పార్టీలో చేర్చుకోవడంపై వారు మనస్థాపం చెందినట్టు చెబుతున్నారు. ఎవరైతే తమని ఇబ్బందులు పెట్టారో వాళ్లకి పార్టీలో పెద్దపీట వేయడం ఏంటనేది వారి వాదన. మరోవైపు అన్ని సర్దుకుంటాయని పార్టీ హై కమాండ్ భావిస్తోంది. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి ఆలా కనిపించడం లేదు. మొదటి నుంచి మాజీ మంత్రి జవహర్‌ను కొవ్వూరు టీడీపీలోని ఒక వర్గం వ్యతిరేకిస్తోంది. ఇప్పుడు రాజీవ్ కృష్ణ, జవహర్ ఏకం అయ్యారు అనేది వారి వెర్షన్. రాజీవ్ కృష్ణ, జవహర్ ఆశీస్సులతో సంక్రాంతి శుభాకాంక్షలు చెబుతూ ఫ్లెక్సీలు వెలియడాన్ని సాక్ష్యంగా చెబుతున్నారు. నిజానికి 2024లో కొవ్వూరు సీటు తనకే అని జవహర్ భావించారు. 2019 ఓటమి తర్వాత టిడిపిలో బలంగా వాయిస్ వినిపించిన వాళ్లలో ఆయన ఒకరు. కానీ గోపాలపురం నుంచి వచ్చిన ముప్పిడి వెంకటేశ్వరరావుకు అధిష్టానం ఎమ్మెల్యే సీటు ఇవ్వడంతో జవహర్ సైలెంట్ అయ్యారు. అంతా చల్లబడింది అనుకున్న సమయంలో కొవ్వూరులో కొత్త గ్రూపులు బయలుదేరడం నియోజకవర్గంలో కుమ్ములాట్లకు కారణమైంది. వైసీపీని ఇబ్బందులు పెట్టాలనుకునే ప్రయత్నంలో ఆ పార్టీ నాయకులను ఆకర్షించి సొంత పార్టీలో కుమ్ములాట్లకు కారణం అవుతోంది అద్దిష్టానం అనేది కొవ్వూరు పరిస్థితులను గమనిస్తున్న వారి విశ్లేషణ. టిడిపి హై కమాండ్ మేల్కొని కొవ్వూరు గ్రూపు తగాదాలకు వెంటనే ఫుల్ స్టాప్ పెట్టకపోతే పార్టీ కంచుకోటగా ఉన్న కొవ్వూరు చేజారిపోయే ప్రమాదం లేకపోలేదు.

## తొక్కిసలాట వెనుక అనుమానాలు




**తిరుపతి, జనవరి 10, పెన్ పవర్:** తిరుపతిలో తొక్కిసలాట జరిగి ఆరుగురు మరణించిన ఘటన అందరినీ కలచి వేసింది. నిజంగా ఇది దురుదృష్టకరమే. కానీ ఇందులో గత ప్రభుత్వం నిర్వాకం కారణం కూడా ఉందన్నది వాస్తవం. గతంలో ఎన్నడూ లేని విధంగా 2019 నుంచి 2024 మధ్య కాలంలోనే తిరుమలలో ఈ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. గతంలో వైకుంఠ ఏకాదశికి ఒకరోజు మాత్రమే వైకుంఠ ద్వార దర్శనం ఉండేది. అదీ కాకుంటే మరుసటి రోజు మధ్యాహ్నం వరకూ దర్శనాలు కొనసాగేవి. భక్తుల రద్దీని బట్టి వైకుంఠ ద్వార దర్శనాన్ని పొడిగించేవారు. కానీ గత ప్రభుత్వం దీనిని పూర్తిగా మార్చివేసింది. వైకుంఠ ద్వార దర్శనాన్ని పది రోజులకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. దీనివల్ల భక్తులకు సౌకర్యం కల్పించడం మాట దేముడెరుగు కానీ.. టీటీడీ ఆదాయాన్ని పొందడానికేనన్నది వాస్తవం. ఎంత మంది భక్తులు వస్తే అంత హుండీ నిండుతుందన్న కారణంతోనే అత్యాశతో గత ప్రభుత్వం ఈ ఆనవాయితీని తొలిసారిగా ప్రారంభించింది. తర్వాత వచ్చిన కూటమి ప్రభుత్వం దీనిని కంటిన్యూ చేసింది. దీంతో పాటు గత ప్రభుత్వం వైకుంఠ ద్వార దర్శనం టిక్కెట్లను తిరుపతిలో ఇచ్చే ప్రక్రియను కూడా ప్రారంభించింది. అసలు తిరుమలలో శ్రీవెకంటేశ్వరస్వామి కొలువై ఉంటే తిరుపతిలో టిక్కెట్లను ఎందుకు విక్రయిస్తున్నారన్నది ఆ వెంకటేశ్వరస్వామికే ఎరుక. ఈ సంప్రదాయాన్ని కూడా ఈ పాలకమండలి కంటిన్యూ చేయడంతోనే ఈ ఘోర దుర్ఘటన తలెత్తింది. నిజానికి తిరుమలలో ఎన్ని గంటలైనా భక్తులు వేచి చూస్తూ క్యూ లైన్ లో శ్రీవారిని దర్శంచుకునే వారు. అక్కడ తొక్కిసలాట సమస్య ఉండదు. బ్రహ్మోత్సవాల సమయంలోనూ తిరుమలకు లక్షల సంఖ్యలో గరుడ వాహన సేవరోజు వచ్చినా ఇలాంటి దుర్ఘటన ఎన్నడూ జరగలేదు.కారణంగానే ఈ ఘటన జరిగిందని చివరకు ముఖ్యమంత్రి చంద్రబాబు సయితం అంగీకరించారు. అది ఈ పాలకవర్గం చేసిన తప్పు అని ఆయన అభిప్రాయపడ్డారు. అదే సమయంలో మరొక అనుమానం కూడా అందరిలోనూ నెలకొంది. కావాలని ఈ దుర్ఘటనకు బాధ్యులు అయిన వారు పోలీసుల్లో ఉన్నారా? అన్న అనుమానం కూడా పాలకపక్షం నుంచి వ్యక్తమవుతుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లు ఇదే రకమైన అనుమానాలను వ్యక్తం చేశారు. పోలీసులు పదకొండు వందల మంది అక్కడ ఉన్నప్పటికీ దుర్ఘటన జరిగిందంటే ఏదో బలమైన కారణం ఉండి ఉంటుందన్న వారి అనుమానాన్ని జ్యుడిషియల్ విచారణలోనే తేలనుంది. మొత్తం మీద తిరుపతి ఘటనపై జగన్ బ్యాచ్ చుట్టూ అనేక అనుమానాలు కలుగుతున్నాయి.అంటే పోలీసుల్లోనే జగన్ అంటే అభిమానం ఉన్న వారు ఈ పనికి పాల్పడ్డారా? అన్నది విచారణలో తేలనుంది. బుడమేరు విజయవాడను ముంచెత్తినప్పుడు కూడా ఇదే తరహా ఆరోపణలు వినిపించాయి. కృష్ణా బ్యారేజీ వద్ద బోట్లు అడ్డుకట్ట వేసి గేట్లు విరగేటట్లు కొందరు ప్రయత్నం చేశారని అప్పట్లో అధికార పార్టీ నేతలు ఆరోపించారు. ఆ బోటును అక్కడి నుంచి తొలగించడానికి పెద్ద యుద్ధమే చేయాల్సి వచ్చింది. అలాగే గేటును పునర్నించేందుకు అష్టకష్టాలు పడాల్సి వచ్చింది. ఇప్పుడు కూడా తిరుపతి ఘటనపై కూడా అలాంటి అనుమానాలు కలుగుతున్నాయని అధికార పార్టీ నేతలు చెబుతున్నారు. పోలీసులు కావాలనే తొక్కిసలాటకు కారణమయ్యారని ప్రత్యక్ష సాక్షులతోపాటు బాధితులు కూడా చెబుతున్నారని పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు ఈ అనుమానాలకు మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి.

## అడ్డంగా బుక్కైన పేర్ని నాని



**విజయవాడ, జనవరి 10,పెన్ పవర్:** మాజీ మంత్రి పేర్ని నాని చుట్టూ ఉచ్చు బిగిస్తోంది. రేషన్ బియ్యం పక్కదారిపై పోలీసులకు కీలక ఆధారాలు లభించినట్లు సమాచారం. మచిలీపట్నంలోపౌరసరఫరాల శాఖకు సంబంధించి గోదాములు దాదాపు 7వేల బస్తాల బియ్యం మాయమైన సంగతి తెలిసిందే. ఆ గోదాములు పేర్ని నాని భార్య జయసుధ పేరిట ఉన్నాయి. ఈ నేపథ్యంలో పౌరసరఫరాల శాఖ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పేర్ని నాని భార్యతో పాటు గోదాము మేనేజర్ మానస్ తేజ కు సైతం నోటీసులు జారీ చేశారు. అటు పేర్ని నాని భార్య పోలీస్ విచారణకు సైతం హాజరయ్యారు. ఇంకోవైపు నానికి సైతం పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఈ తరుణంలో ఈ కేసులో కీలక ఆధారాలు పోలీసులకు పట్టుబడినట్లు సమాచారం. మార్చిలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అధికారులు ఎన్నికల విధుల్లో ఉండగా.. బియ్యం పక్కదారి పట్టించినట్లు అనుమానిస్తున్నారు. ఇందుకోసం మినీ వ్యానులను వాడినట్లు తెలుస్తోంది.పేర్ని నాని భార్య జయసుధ పేరిట ఇక్కడ గోదాములు ఉన్నాయి. వైసిపి హయాంలో పౌరసరఫరాల శాఖకు ఈ గోదాములను అద్దెకు ఇచ్చారు. రేషన్ బియ్యం ఈ గోదాముల్లో నిల్వ చేస్తుంటారు. వీటికి మేనేజర్ గా మానస తేజ్ ఉన్నారు. ఆయన నెలవారి జీతం 12 వేల రూపాయలు. అయితే ఒకేసారి మానస తేజ అకౌంట్ నుంచి పేరుని నాని ఎకౌంటుకు లక్ష 75 వేల రూపాయలు బదిలీ చేయడంపై అనుమానాలు ఉన్నాయి. తన యజమాని భర్తకు అంత మొత్తంలో మేనేజర్ పంపడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మానస తేజ అకౌంట్లో సుమారు 25 లక్షల మేర లావాదేవీలు జరిగినట్లు కూడా గుర్తించారు. అందులో ఆయన వ్యక్తిగత అవసరాల కోసం ఏడు లక్షల రూపాయలు ఖర్చు చేసినట్లు కూడా పోలీస్ విచారణలో తేలినట్లు తెలుస్తోంది. తక్కువ జీతానికి పనిచేస్తున్న మానస తేజకు అంత మొత్తంలో డబ్బు ఎక్కడి నుంచి వచ్చిందని పోలీసులు విచారణ చేపడుతున్నారు. పోలీసులకు కీలక ఆధారాలు లభించడంతో.. కోర్టు అనుమతితో ఒకరోజు కస్టడీలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఈ బ్యాంకులో నగదు లావాదేవీల విషయంపై ప్రశ్నించినట్లు సమాచారం. మేనేజర్ మానస తేజ తో పాటు డ్రైవర్ మంగారావు, మిల్లర్ ఆంజనేయులను పోలీసులు విచారించారు. అయితే మేనేజర్ పోలీస్ విచారణకు సహకరించలేదని తెలుస్తోంది. దీంతో నిందితులను మరో ఐదు రోజులు కష్టడీకి ఇవ్వాలని పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేసేందుకు సిద్ధమవుతున్నారు. మంత్రిగా ఉంటూ పేర్ని నాని అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పుడు ఆయన చుట్టూ ఈ కేసు తిరుగుతోంది. అయితే నిందితులు పేర్ని నాని పేరు ఎక్కడ బయట పెట్టడం లేదు. రేషన్ బియ్యం తరలించడంలో మాజీమంత్రి నానికి సంబంధం లేదని.. తామే విక్రయించామని వారు పోలీసులకు చెబుతున్నారు. ఇంతటి భారీ మొత్తంలో బియ్యం తరలించడం అక్కడ పనిచేసే వారితో సాధ్యం కాదని.. కచ్చితంగా నాని హస్తం ఉందని అనుమానిస్తున్నారు. అందుకే ఆయన చుట్టూ ఉచ్చు బిగిస్తున్నారు. మొత్తానికైతే ఈ రేషన్ బియ్యం పంపిణీ వ్యవహారంలో మాజీ మంత్రి పేర్ని నానిని అరెస్టు చేసేందుకు సిద్ధపడుతున్నట్లు సమాచారం. మరి అందులో ఎంత వాస్తవం ఉందో తెలియాలి.

# డిఫెన్స్ ఆడగలిగితే అతను ప్రతి మ్యాచ్‌లో సెంచరీ కొట్టగలడు



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ బోర్డర్ గానస్కర్ ట్రోఫీలో విఫలమైన సంగతి తెలిసిందే. పంత్ నుంచి అడపాదడపా ఇన్నింగ్స్ లు మినహాయిస్తే ఒక్క మ్యాచ్ విన్నింగ్ నాక్ కూడా రాలేదు. 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ లో 254 పరుగులు మాత్రమే చేయగలిగాడు . ఎన్నో అంచనాల మధ్య ఆస్ట్రేలియా గడ్డపై అడుగుపెట్టిన పంత్ విఫలం కావడం టీమిండియా విజయావకాశాలపై ప్రభావం చూపించింది. ఈ సిరీస్ లో పంత్ షాట్ సెలక్షన్ పై తీవ్ర విమర్శలు వచ్చాయి. అయితే ఇటీవలే అంతర్జాతీయ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించిన టీమిండియా ఆఫ్ స్పిన్నర్ రవి చంద్రన్ అశ్విన్ పంత్ సామర్థ్యాన్ని కొనియాడాడు. అశ్విన్ మాట్లాడుతూ.. " రిషబ్ పంత్ కు అన్ని షాట్స్ ఆడగలిగే సామర్థ్యం ఉంది. అతనికి రివర్స్ స్వీప్, స్లాగ్ స్వీప్ లాంటి షాట్స్ ఆడగలడు. సమస్య ఏమిటంటే ఈ షాట్‌లన్నీ హై-రిస్క్ షాట్‌లు. తన డిఫెన్స్‌తో అతను 200 బంతులు ఎదుర్కొంటే ప్రతి గేమ్‌లో తప్పకుండా పరుగులు సాధిస్తాడు. తన గేమ్ ను మెరుగు పర్చుకుంటే ప్రతి మ్యాచ్ లో 100 పరుగులు కొడతాడు. సిడ్నీ టెస్టులో రెండు రెండు వేర్వేరు నాక్‌లు ఆడాడు. తొలి ఇన్నింగ్స్ లో 40 పరుగులు చేసినా ఎవరు గుర్తించలేదు. రెండో ఇన్నింగ్స్ లో వేగంగా హాఫ్ చేసిన ఇన్నింగ్స్ కి ప్రశంసలు లభించాయి". అని ఈ దిగ్గజ స్పిన్నర్ చెప్పుకొచ్చాడు.

కారు ప్రమాదంలో రోడ్డు ప్రమాదానికి గురైన పంత్.. తన పునరాగమనాన్ని ఘనంగా చాటుకున్నాడు. దాదాపు రెండేళ్ల తర్వాత టెస్ట్ క్రికెట్ లోకి అడుగుపెట్టిన ఈ యువ వికెట్ కీపర్.. రీ ఎంట్రీలో తన తొలి టెస్ట్ మ్యాచ్ లో సెంచరీతో సత్తా చాటాడు. చెన్నై వేదికగా జరిగిన తొలి టెస్టు రెండో ఇన్నింగ్స్ లో 124 బంతుల్లో సెంచరీని పూర్తి చేసుకున్నాడు. ప్రస్తుతం బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ఆడుతూ బిజీగా ఉన్నాడు. ఐపీఎల్ చరిత్రలో రిషబ్ పంత్ కు కనీ వినీ ఎరుగని ధర లభించింది. వేలానికి ముందు ఖచ్చితంగా భారీ ధర పలుకుతాడని ఆశించిన అతనిపై కోట్ల వర్షం కురిసింది. ఇటీవలే 2024 మెగా వేలంలో రూ. 27 కోట్ల రూపాయలకు రిషబ్ పంత్ ను లక్నో సూపర్ జయింట్స్ దక్కించుకుంది. ఐపీఎల్ చరిత్రలోనే ఇది అత్యధిక ధర కావడం విశేషం.

# తలకు తగిలిన బ్యాట్.. వార్నర్‌కు తృటిలో తప్పిన ప్రమాదం

**హైదరాబాద్ పెన్ పవర్:** బిగ్ బాష్ లీగ్ లో ఆస్ట్రేలియా మాజీ ఓపెనర్ కు పెను ప్రమాదం నుంచి బయటపడ్డాడు. సిడ్నీ థండర్ తరపున ఆడుతున్న వార్నర్.. హెూబర్ట్ హరికేన్స్ తో శుక్రవారం (జనవరి 10) జరిగిన మ్యాచ్ లో ఈ సంఘటన జరిగింది. ఇన్నింగ్స్ తొలి ఓవర్ లో లే మెరెడిత్ వేసిన బంతిని వార్నర్ మిడాఫ్ దిశగా ఆడాడు. ఈ దశలో బ్యాట్ విరిగి వార్నర్ తల వెనుక భాగంలో తగిలింది. అదృష్టవశాత్తు వార్నర్ తలకు ఎలాంటి గాయం కాలేదు. ఈ సంఘటనను బిగ్ బాష్ లీగ్ తమ అధికారిక ఎక్స్ లో వీడియో షేర్ చేశారు. అంతర్జాతీయ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించిన వార్నర్ బిగ్ బాష్ లీగ్ లో అదరగొడుతున్నాడు. ఈ లీగ్ లో వరుసగా రెండో హాఫ్ సెంచరీతో చెలరేగుతున్నాడు. హెూబర్ట్ హరికేన్స్ పై నేడు 66 బంతుల్లో 7 ఫోర్లతో 88 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. జట్టు చేసిన 164 పరుగుల్లో వార్నర్ ఒక్కడే సగానికి పైగా పరుగులు చేయడం విశేషం. ఈ మ్యాచ్ లో వార్నర్ రాణించినా హెూబర్ట్ హరికేన్స్ పై సిడ్నీ థండర్ ఓడిపోయింది. మొదట బ్యాటింగ్ చేసిన సిడ్నీ థండర్ వార్నర్ (88) రాణించడంతో నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 164 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో హెూబర్ట్ హరికేన్స్ మరో 19 బంతులు మిగిలి ఉండగానే ఛేజ్ చేసింది. టిమ్ డేవిడ్ 38 బంతుల్లో 66 పరుగులు చేసి జట్టుకు ఒంటి చేత్తో విజయాన్ని అందించాడు. అతని ఇన్నింగ్స్ లో 4 ఫోర్లు, 6 సిక్సర్లు ఉన్నాయి.



# అంతర్జాతీయ క్రికెట్‌కు టీమిండియా ఫాస్ట్ బౌలర్ రిటైర్మెంట్



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత పేసర్ వరుణ్ ఆరోన్ అంతర్జాతీయ క్రికెట్ ను రిటైర్మెంట్ ప్రకటించాడు. 35 ఏళ్ల ఆరోన్ శుక్రవారం (జనవరి 10) సోషల్ మీడియా వేదికగా రిటైర్మెంట్ అవుతున్నట్టు తన నిర్ణయాన్ని తెలిపాడు. "గత 20 సంవత్సరాలుగా క్రికెట్ ఆడినందుకు సంతోషంగా ఉంది. దేవుడు, నా కుటుంబం, స్నేహితులు, సహచరులు, కోచ్‌లు, సహాయక సిబ్బంది, అభిమానులు లేకుండా ఈ ప్రయాణం సాధ్యమయ్యేది కాదు. నా క్రికెట్ ప్రయాణంలో సహకరించిన వారందరికీ నా కృతజ్ఞతలు". అని ఇంస్టాగ్రామ్ ద్వారా వరుణ్ ఆరోన్ తెలిపాడు.

2011 లో వరుణ్ ఆరోన్ ఐపీఎల్ లో అద్భుతంగా రాణించి ఇంగ్లాండ్ పై తొలిసారి భారత వన్డే జట్టులో చోటు సంపాదించాడు. అదే సంవత్సరం నవంబర్ లో వెస్టిండీస్ పై టెస్ట్ అరంగేట్రం చేశాడు. గంటకు 150 కిలో మీటర్ల వేగంతో బౌలింగ్ చేస్తూ అందరి దృష్టిని ఆకర్షించాడు. టీమిండియా తరపున కేవలం 9 టెస్టులు.. 9 వన్డేలు మాత్రమే ఆడాడు. టెస్టుల్లో 18 వికెట్లు తీసిన ఆరోన్ వన్డేల్లో 11 వికెట్లు పడగొట్టాడు. అయితే ఆ తరవాత పేలవ ఫామ్ కారణంగా భారత జట్టులో స్థానం కోల్పోయాడు. 2015 లో చివరిసారిగా భారత జట్టు తరపున చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. బెంగళూరు వేదికగా జరిగిన ఈ టెస్టులో ఆరోన్ పెద్ద రాణించకపోవడంతో జట్టులో స్థానం కోల్పోయాడు. ఈ పదేళ్లలో ఐపీఎల్ తో పాటు దేశవాళీ క్రికెట్ ఆడుతూ వచ్చాడు. ఐపీఎల్ లో 52 మ్యాచ్ లాడిన ఈ పేసర్ 44 వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు.

# టాప్ 10 లిస్ట్.. గేమ్ చేంజర్ థియేటర్ కౌంట్ ఎంత?

## నారింజ రంగులో సందీప ధర్ మచ్చలేని లుక్స్





గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా శంకర్ కాంబినేషన్‌లో రూపొందిన భారీ పాన్ ఇండియా చిత్రం 'గేమ్ చేంజర్' సంక్రాంతి బరిలో సందడి చేయబోతోన్న విషయం తెలిసిందే. ఈ సినిమా టీజర్, ట్రైలర్ విడుదల తర్వాత ప్రేక్షకులలో మరింత ఉత్సాహాన్ని నింపింది. ప్రపంచవ్యాప్తంగా 6600 పైగా థియేటర్లలో ఈ చిత్రం విడుదలవుతుండటంతో టాలీవుడ్ తరపున హైయెస్ట్ థియేటర్ కౌంట్ సాధించిన చిత్రాల జాబితాలో స్థానం సంపాదించింది.

ఈ రేంజ్ రీచ్ కావడం సినిమాపై ప్రేక్షకుల అంచనాలను మరింత పెంచింది. గత ఏడాది పుష్ప 2 పది వేల థియేటర్స్ లో విడుదలై టాప్ లో కొనసాగుతోంది. ఇక 'గేమ్ చేంజర్' కూడా సంక్రాంతి రేసులో మరింత ఆకర్షణీయంగా నిలుస్తోంది. నిర్మాత దిల్ రాజు భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. శంకర్ దర్శకత్వ ప్రతిభతో సినిమా విజువల్ ట్రీట్‌గా మారబోతుందని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు.

'గేమ్ చేంజర్' థియేటర్ల కౌంట్ విషయంలో కొత్త రికార్డులు నమోదు చేయనుంది. టాలీవుడ్‌లో ఇప్పటికే పుష్ప-2, ఆర్ఆర్ఆర్ వంటి సినిమాలు ఈ లెక్కల్లో సత్తా చూపాయి. వాటితో పోలిస్తే 'గేమ్ చేంజర్' థియేటర్ కౌంట్ హిందీలో కాస్త తక్కువే. ఇక చరణ్ సినిమా మరోసారి పాన్ ఇండియా సినిమాగా ప్రేక్షకుల హృదయాలను గెలుచుకునే ప్రయత్నంలో ఉంది. హైయెస్ట్ థియేటర్ కౌంట్ సాధించడం పక్కా విజయం వైపు తీసుకెళ్తుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి.

ఇప్పటివరకు టాలీవుడ్ నుండి హైయెస్ట్ థియేటర్ కౌంట్ సాధించిన సినిమాలలో ప్రభాస్ సినిమాలే ఎక్కువగా ఉన్నాయి. బాహుబలి నుంచి ప్రభాస్ సినిమాలు 6 వేలకు తక్కువ ఉండడం లేదు. ఇక పుష్ప 2తో బన్నీ %===% రికార్డులను బ్రేక్ చేసి టాప్ లో కొనసాగుతున్నాడు. దేవర 6వ స్థానంలో ఉండగా గేమ్ చేంజర్ ఆ లిస్టులో 9వ స్థానంలో నిలవడం గమనార్హం.

**టాలీవుడ్ హైయెస్ట్ థియేటర్ కౌంట్ మూవీస్**

1. పుష్ప 2 - 10,410
2. ఆర్ఆర్ఆర్ - 10,200
3. బాహుబలి 2 - 8500-9000
4. కల్కి 2898 ఎడి - 8400-8500
5. సాహెూ - 7978
6. దేవర పార్ట్ 1 - 7100-7250
7. రాధే శ్యామ్ - 7010
8. ఆదిపురుష్ - 7000
9. గేమ్ చేంజర్ - 6550
10. సలార్ పార్ట్ 1 - 620

ఎత్నిక్ వేర్‌లో నిక్కీ తంబోలి అద్భుతమైన ఫోటోషూట్



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com